ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -279 | పేజీలు - 8 వెల - 03/- | శనివారం 24 జనవరి 2026

**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

# అన్నివర్గాలకు బ్యాంకర్లు రుణాలు ఇవ్వాలి




## రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో సిఎం చంద్రబాబు

**ప్రైవేట్ వ్యక్తుల జోలికి వెళ్లకుండా చూడాలి**

**చిన్నతరహా పరిశ్రమలు, డ్వాక్రాలకు రుణాలు అందాలి**

**రుణాల రీ షెడ్యూల్ అవకాశాన్ని వినియోగించుకోవాలి**

**ప్రకృతి సేద్యం చేసే వారికి విరివిగా రుణాలు ఇవ్వండి**

**బ్యాంకర్ల స్థాయి మీటింగ్‌లో కలెక్టర్లను కూడా ఆహ్వానించాలి**

అమరావతి, **జనవరి 23,( రిపబ్లిక్ న్యూస్):-**
రుణాల రీషెడ్యూల్‌తో రూ.1,108 కోట్ల మేర ఆదా చేయగలిగామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఎంఎస్‌ఎంఈలు, వివిధ కీలక రంగాలు అభివృద్ధి జరిగేలా బ్యాంకర్ల సహకారం అందించాలని కోరారు. వ్యాపారాల్లో బలహీనవర్గాలకు చేయూతనిచ్చే ఎంఎస్‌ఎంఈలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అమరావతిలో బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో సీఎం మాట్లాడారు. ఎంఎస్‌ఎంఈలకు ప్రభుత్వం, బ్యాంకర్లే వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరముంది. వాటి పోత్సాహంతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుంది. వైకాపా పాలనలో వ్యవస్థలు గాడి తప్పి ప్రభుత్వానికి క్రెడిబులిటీ పోయింది. పెద్ద ఎత్తున వడ్డీలకు అప్పులు తెచ్చారు. క్రెడిబులిటీ ఉంటే తక్కువ వడ్డీలకు రుణాల తీసుకురావొచ్చు. రాష్ట్రంలో 2 లక్షల కోట్ల మేర రుణాలను రీషెడ్యూల్ చేసుకునే అవకాశం ఉందని అంచనా వేశామని అన్నారు. ఇప్పటి వరకు రూ.49వేలకోట్లు రీషెడ్యూల్ చేశాం. ప్రకృతి సేద్యం మరింత విస్తరించేందుకు బ్యాంకర్ల నుంచి ప్రోత్సాహం అందాలి. మిగతా 2లో...



2లో.

# కేరళలో కొత్త రైళ్లకు ప్రధాని మోదీ పచ్చజెండా..

## తెలుగు రాష్ట్రాలకు మరో సర్వీస్

**కేరళలో మూడు అమృత్ భారత్, ఒక ప్యాసింజర్ రైలును ప్రారంభించిన ప్రధాని**

**తిరువనంతపురం నుంచి తెలంగాణలోని చర్లపల్లికి కొత్త అమృత్ భారత్ సర్వీసు**

**నాన్-ఏసీ కోచ్‌లలోనూ సీసీటీవీ, చార్జింగ్ సాకెట్ల వంటి మెరుగైన సౌకర్యాలు**

**సామాన్యులకు తక్కువ ధరలో సౌకర్యవంతమైన ప్రయాణం లక్ష్యంగా ఈ రైళ్లు**

# సరస్వతీ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**బాసర, వర్గల్‌లో జోరుగా అక్షరాభ్యాసాలు**

**ప్రత్యేక పూజలు చేపట్టిన భక్తులు**

నిర్మల్, **జనవరి 23,( రిపబ్లిక్ న్యూస్):-**
దేశవ్యాప్తంగా వసంత పంచమి వేడుకలను భక్తులు ఉత్సాహంగా జరుపుకున్నారు. విద్య, జ్ఞానం, వాక్చాతుర్యానికి దేవతగా పరిగణించే సరస్వతి దేవికి అంకితం చేయబడింది. జ్ఞానం, విద్య, కళలలో విజయం కోరుతూ ప్రజలు సరస్వతి దేవిని పూజిస్తారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సృజనాత్మక రంగాలలో ఉన్నవారికి చాలా ముఖ్యమైనది. మారుతున్న ఋతువుల ప్రారంభం, వసంతకాలం ఆగమనాన్ని సూచిస్తుంది. వసంత పంచమి నాడు సరస్వతి దేవిని భక్తగా పూజించడం వల్ల చదువుపై దృష్టి పెట్టడానికి, జీవితంలో సానుకూల మార్పులు వస్తాయని నమ్ముతారు. దీంతో పలు ఆలయాల్లో ముఖ్యంగా అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణలోని బాసర,వర్గల్, ఓయూ క్యాంపస్ తదితర సరస్వతీ ఆలయాల్లో విద్యార్థుల సందడి కనిపించింది. అక్షరాభ్యాసాలకు చిన్నారులు తరలివచ్చారు. మిగతా 2లో...



# సీమకు నీటి తరలింపులో సరి కొత్త రికార్డ్

**చరిత్రలో 40.109 టీఎంసీల నీటి తరలింపు**

**కేవలం 190 రోజుల్లో నీటి తరలింపు**

**సీమను సస్యశ్యామలం చేసినందుకు సీఎంకు సీమ మంత్రుల కృతజ్ఞతలు**



**అమరావతి ప్రతినిధి, జనవరి 23,(రిపబ్లిక్ న్యూస్):**
హంద్రీ-నీవా ప్రాజెక్టును రికార్డ్ స్థాయిలో నీటిని సీమ జిల్లాలకు తరలించి రికార్డ్ సృష్టించింది ఏపీ జలవనరుల శాఖ. హంద్రీ-నీవా ప్రాజెక్టు నుంచి తొలిసారిగా 40.109 టీఎంసీల నీటిని ఇరిగేషన్ అధికారులు డ్రా చేశారు. ప్రాజెక్ట్ డిజైన్డ్ కెపాసిటీని మించి ఈ స్థాయిలో నీటిని తరలించడం ఇదే తొలిసారి. రికార్డు స్థాయిలో నీటిని తరలించడమే కాకుండా..

# అనధికార లే ఔట్ల రెగ్యులేషన్ గడువు పొడిగింపు

**ప్రభుత్వం ప్రకటన విడుదల**


2లో.

# ముగిసిన మిథున్ రెడ్డి ఈడీ విచారణ..

**మీడియాతో మాట్లాడేందుకు నిరాకరణ**

**హైదరాబాద్‌లో 7 గంటల పాటు ప్రశ్నించిన ఈడీ**

**కోర్టు ఆదేశాల వల్ల వివరాలు వెల్లడించలేనని స్పష్టం చేసిన ఎంపీ**

**హైదరాబాద్ జనవరి 23,( రిపబ్లిక్ న్యూస్):-**
ఏపీ మద్యం కుంభకోణం (ఏపీ లిక్కర్ స్కామ్) కేసులో దర్యాప్తు మరింత వేగవంతమైంది. ఈ కేసులో భాగంగా వైసీపీ రాజంపేట ఎంపీ పి.వి. మిథున్ రెడ్డి శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని ఈడీ జోనల్ కార్యాలయంలో ఆయనను అధికారులు సుమారు ఏడు గంటల పాటు సుదీర్ఘంగా ప్రశ్నించి, కీలక వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు.
మిగతా 2లో...



# మంత్రి లోకేశ్ దావోస్ పర్యటన విజయవంతం

**ఆర్ఎంజెడ్ సంస్థతో సుమారు రూ. లక్ష కోట్ల పెట్టుబడి ఒప్పందం ఖరారు**

**ఈ ఒప్పందంతో రాష్ట్రంలో దాదాపు లక్ష ఉద్యోగాల కల్పనకు అవకాశం**

**విశాఖ, రాయలసీమలో భారీ ప్రాజెక్టుల ఏర్పాటుకు మార్గం సుగమం**

**పలు దిగ్గజ సంస్థలతో 45 కీలక సమావేశాల్లో పాల్గొన్న మంత్రి లోకేశ్**




**జనవరి 23,( రిపబ్లిక్ న్యూస్):-**
స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొన్న రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి తిరుగుపయనమయ్యారు. నాలుగు రోజుల పాటు సాగిన ఈ పర్యటనలో ఆంధ్రప్రదేశ్‌కు భారీగా పెట్టుబడులను ఆకర్షించడంలో లోకేశ్ బృందం సఫలీకృతమైంది. మిగతా 2లో...

# అమెరికా మరో సంచలన నిర్ణయం

**డబ్ల్యూహెచ్‌వోనుంచి వైదులుగుతున్నట్లు ప్రకటన**

వాషింగ్టన్ **జనవరి 23,( రిపబ్లిక్ న్యూస్):-**
అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అనేక విషయాల్లో దూకుడుగా వ్యవహరిస్తున్న ట్రంప్ సర్కార్ ఇప్పుడు ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్‌వోనుంచి అధికారికంగా వైదొలిగింది. రెండోసారి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలు సందర్భాల్లో ఆ సంస్థ నుంచి వైదొలుగుతామని హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా అగ్రరాజ్యం తన నిర్ణయాన్ని ప్రకటించడం గమనార్హం. మిగతా 2లో...




# ఏడు గంటలు కేటీఆర్ విచారణ

**కోట్ల రూపాయల ఎలక్టోరల్ బాండ్లు, ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ ఆరా**

**కొన్నింటికి మాజీమంత్రి ఎదురు ప్రశ్నలు**

**జూబ్లీహిల్స్ వద్ద బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళన**

**హైదరాబాద్ జనవరి 23,( రిపబ్లిక్ న్యూస్):-**
రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్‌ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఏడు గంటలకు పైగా సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. ప్రధానంగా ఎలక్టోరల్ బాండ్ల ద్వారా కోట్లాది రూపాయలు సేకరించడం, ప్రముఖుల ఫోన్ ట్యాపింగ్మిగతా 2లో...





## సరస్వతీ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

(మొదటి పేజీ తరువాయి)

నిర్మల్ జిల్లాలోని బాసర శ్రీ జ్ఞానసరస్వతి అమ్మవారి ఆలయంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాసర పుణ్యక్షేత్రం. భక్తుల తో కిక్కిరిసిపోయింది. వసంత పంచమి సందర్భంగా అమ్మవార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామునుంచే ప్రత్యేక అక్షరాభ్యాసం, కుంకుమార్చన పూజలు మొదలయ్యాయి. వేకువ జామునుంచే భక్తుల రద్దీ కొనసాగుతోంది. గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అర్ధరాత్రి నుంచి చదువుల తల్లి దర్శనం కోసం భక్తులు వేచి ఉన్నారు. చిన్నారుల అక్షర శ్రీకార పూజలు.. గోదావరి నదిలో భక్తుల పుణ్య స్నానాలు కొనసాగాయి. వసంత పంచమిని పిల్లలకు పాఠశాల విద్య ప్రారంభించడానికి శుభప్రదంగా భావిస్తారు. ఈ రోజున చిన్న పిల్లలకు మొదటిసారి రాయడం నేర్పించడం లేదా విద్యకు సంబంధించిన ఏదైనా కొత్త అడుగు వేయడం శుభప్రదంగా భావిస్తారు. ఈ రోజున పేద పిల్లలకు పుస్తకాలు, నోట్‌బుక్‌లు లేదా పెన్నులు దానం చేయడం కూడా పుణ్యప్రదంగా పరిగణిస్తారు. ఈ క్రమంలో అమ్మవారి ఆలయంలో పెద్ద ఎత్తున అక్షరాభ్యాసాలు సాగాయి.

## సీమకు నీటి తరలింపులో సరి కొత్త రికార్డ్

(మొదటి పేజీ తరువాయి)

. కేవలం 190 రోజుల్లోనే ఈ స్థాయిలో నీటిని ఇరిగేషన్ అధికారులు రాయలసీమకు తరలించారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయినప్పటి నుంచి ఈ స్థాయిలో నీటి తరలింపు తొలిసారిగా జరగడంతో సీమ జిల్లాల రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రాయలసీమ జిల్లాలకు చెందిన మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్ రెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. హంద్రీ-నీవా ప్రాజెక్టు ద్వారా ప్రస్తుతం సీమ రైతులు నీటిని అందుకోగలగడానికి కారణం టీడీపీ, కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబేనని మంత్రులు వ్యాఖ్యానించారు. గతంలో 1 పంపు నుంచి మాత్రమే నీటిని డ్రా చేసుకునే పరిస్థితి ఉండేదని కానీ ప్రస్తుతం 6 పంపులను వినియోగించేలా సామర్థ్యం పెంచి హంద్రీ-నీవా పనులను నాడు చేపట్టారని మంత్రి పయ్యావుల గుర్తు చేశారు. ఇక ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 6 పంపుల సామర్థ్యాన్ని 12 పంపుల వరకు పెంచిందని మంత్రి కేశవ్ సీఎంకు గుర్తు చేశారు. అలాగే 100 రోజుల్లో హంద్రీ-నీవా కాల్వల వెడల్పు పనులను పూర్తి చేశామని..ఇది కూడా ఓ రికార్డేనని మరో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రస్తావించారు. హంద్రీ-నీవా ప్రాజెక్టులో భాగమైన మచ్చుమర్రి ప్రాజెక్టు ఓ మేలి మలుపు అని... దాని నిర్మాణం వల్లే రాయలసీమకు నీరందించే విషయంలో సత్ఫలితాలు సాధించగలుగుతున్నామని ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. నాడు మచ్చుమర్రి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం ద్వారా సీమ ప్రజలకు ఈ స్థాయిలో నీటిని అందించేందుకు అవకాశం కలిగిందని రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు చెప్పారు. ఈ పనులను సీఎం చంద్రబాబు నిరంతర పర్యవేక్షణలో చేపట్టడంతో పాటు పక్కా ప్రణాళికను రూపొందించారని మంత్రులు ప్రస్తావించారు. ప్రస్తుతం హంద్రీ-నీవా నుంచి నీటిని డ్రా చేసే విషయంలో రికార్డ్ సృష్టించామని దీంతో పాటు మరో రికార్డ్ కూడా సృష్టించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఇక్కడితో ఆగకూడదని... 50 టీఎంసీల వరకు నీటిని హంద్రీ-నీవా ద్వారా సీమ జిల్లాలకు తరలించాలని మంత్రి నిమ్మల రామానాయుడును సీఎం ఆదేశించారు. దీంతో పాటు రాయలసీమ ప్రాంతంలోని రిజర్వాయర్లు, చెరువులను నీటితో నింపాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అన్ని చెరువులు, రిజర్వాయర్లు నిండినప్పుడే తనకు సంతోషమని సీఎం చంద్రబాబు చెప్పారు. ఫిబ్రవరి నెలాఖరు లేదా మార్చి నెల మొదటి వారంలోగా అదనంగా మరో 10 టీఎంసీలను తరలించి మొత్తంగా 50 టీఎంసీల నీటిని తరలించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి నిమ్మల రామానాయుడు ముఖ్యమంత్రికి తెలియచేశారు.

## ముగిసిన మిథున్ రెడ్డి ఈడీ విచారణ..

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని ఈడీ జోనల్ కార్యాలయంలో ఆయనను అధికారులు సుమారు ఏడు గంటల పాటు సుదీర్ఘంగా ప్రశ్నించి, కీలక వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో (2019-2024) మద్యం విధానంలో చోటుచేసుకున్న అక్రమాలు, నిధుల మళ్లింపు ఆరోపణలపై ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గతంలోనే మిథున్ రెడ్డికి సమన్లు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఆయన ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. మద్యం విధాన రూపకల్పన, డిస్టిలరీలతో సంబంధాలు, నిధుల లావాదేవీల వంటి పలు కీలక అంశాలపై అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది.విచారణ ముగిసిన అనంతరం బయటకు వచ్చిన మిథున్ రెడ్డి మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు. ఈ కేసుకు సంబంధించి కోర్టు ఆదేశాలు ఉన్నందున తాను ఎలాంటి వివరాలు వెల్లడించలేనని స్పష్టం చేసి, అక్కడి నుంచి నేరుగా తన నివాసానికి వెళ్లిపోయారు. గతంలో ఏపీ పోలీస్ సిట్ (సిట్) ఇదే కేసులో మిథున్ రెడ్డిని ఏ5 నిందితుడిగా చేర్చి అరెస్టు చేసింది. ప్రస్తుతం ఆయన బెయిల్‌పై ఉన్నారు.సఈ కేసులో రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డిని గురువారం దాదాపు ఏడు గంటల పాటు విచారించిన మరుసటి రోజే మిథున్ రెడ్డిని విచారించడం ప్రాధాన్యత సంతరించుకుంది. విజయసాయి రెడ్డి వాంగ్మూలం ఆధారంగా లభించిన సమాచారంతోనే ఈడీ దర్యాప్తును ముందుకు తీసుకెళుతున్నట్లు తెలుస్తోంది. ఈ వరుస విచారణలతో కేసులో మరిన్ని కీలక వాస్తవాలు వెలుగులోకి వస్తాయని, మరికొందరు ప్రముఖులకు కూడా సమన్లు జారీ చేసే అవకాశం ఉందని దర్యాప్తు వర్గాలు భావిస్తున్నాయి.

## మంత్రి లోకేశ్ దావోస్ పర్యటన విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

ఈ పర్యటనలో అతిపెద్ద విజయంగా ఆర్ఎంజెడ్ కార్పొరేషన్‌తో కుదిరిన ఒప్పందం నిలిచింది. దీని ద్వారా రానున్న ఐదారు సంవత్సరాల్లో రాష్ట్రంలో సుమారు 10 బిలియన్ డాలర్లు (దాదాపు రూ. 91,000 కోట్లు) పెట్టుబడి పెట్టేందుకు ఆ సంస్థ ముందుకొచ్చింది. ఈ పెట్టుబడులతో విశాఖపట్నంలోని కాపులుప్పాడలో భారీ ఐటీ పార్క్, డేటా సెంటర్‌తో పాటు రాయలసీమలోని టేకులోడులో ఇండస్ట్రియల్, లాజిస్టిక్స్ పార్క్ ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో దాదాపు లక్ష మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.తన పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్ మొత్తం 45 కీలక సమావేశాల్లో పాల్గొన్నారు. ఆర్ఎంజెడ్ తో పాటు బ్లాక్‌స్టోన్, బ్రూక్‌ఫీల్డ్, వెస్టాస్, జెరా వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థల అధినేతలతో భేటీ అయి, ఏపీలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రపంచ వేదికపై ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను తిరిగి నిలబెట్టడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగింది.

## అనధికార లే ఔట్ల రెగ్యులేషన్ గడువు పొడిగింపు

అమరావతి, **జనవరి 23,( రిపబ్లిక్ న్యూస్):-** అనధికార లేఅవుట్ల రెగ్యులరైజేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి గడువు పొడిగించింది. మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ 2025 కింద దరఖాస్తులు చేసుకునేందుకు ఏప్రిల్ 23 వరకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ పథకం కింద అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవాలనుకునే వారు రూ.10,000 ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఇప్పటికే ఎల్ఆర్ఎస్?2025 ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 61,947 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. అనధికార లేఅవుట్ల రెగ్యులరైజేషన్ పక్రియలో అధికారులు అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హెచ్చరించారు. ప్రజలు మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా దరఖాస్తు చేసుకోవాలని, నిబంధనల ప్రకారం పారదర్శకంగా పక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోపే దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ శాఖ కోరింది.

# అన్నివర్గాలకు బ్యాంకర్లు రుణాలు ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇకపై బ్యాంకర్ల సమావేశానికి జిల్లా కలెక్టర్లను కూడా ఆహ్వానించాలని చంద్రబాబు సూచించారు. ఈ సమావేశంలో అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. వివిధ రంగాలకు ఇచ్చే రుణాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే పరిస్థితి ఉండకూడదన్నారు. వ్యవసాయం సహా ఏ అవసరం వచ్చినా బ్యాంకుల వద్దకు వెళ్లి రుణాలు తీసుకునే పరిస్థితి రావాలని.. బ్యాంకర్లు ఆ దిశగా పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇవ్వాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెన్యూవబుల్ ఎనర్జీకి ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నాయని వెల్లడించారు. డిస్కంలు కూడా కౌంటర్ గ్యారంటీ ఇస్తున్నాయని.. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు ఇచ్చే రుణాలపై మరింత చొరవ చూపాలని దిశానిర్దేశర చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రుణాలు పెద్దఎత్తున ఇవ్వాలని..అప్పుడే అన్నిరంగాల్లో వారు ఎదుగుతారని చెప్పుకొచ్చారు. వారికోసం ప్రభుత్వం చేయాల్సింది చేస్తోందని.. బ్యాంకర్ల వైపు నుంచీ సహకారం ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలని.. పేద, ధనికుల మధ్య తారతమ్యాలు పోవాలని సూచించారు. రాజధాని అమరావతిని ఫైనాన్స్ సంస్థలకు కేంద్రంగా చేయాలని భావిస్తున్నామని వ్యాఖ్యానించారు. బ్యాంకులతో సహా వివిధ ఆర్థిక రంగ సంస్థలు కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాయని సీఎం వివరించారు. ఇటీవలే 15 బ్యాంకుల కార్యాలయాల ఏర్పాటుకు శంకుస్థాపన చేశామని.. సంబంధిత నిర్మాణాలు మరింత ఊపందుకుని త్వరితగతిన పూర్తి కావాలని సూచించారు సీఎం. డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసిన విధంగానే.. ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను బలోపేతం చేయాలని మార్గనిర్దేశర చేశారు. టిడ్కో ఇళ్ల విషయంలో జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయకపోవడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఆ టిడ్కో ఇళ్లకు రుణాలు ఇచ్చేందుకు కూడా బ్యాంకర్లు అంగీకరించడం లేదని తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి తమ వైపు నుంచి ప్రయత్నిస్తున్నామని.. బ్యాంకర్లు కూడా సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. డ్వాక్రా గ్రూపు బ్యాంక్ ఖాతాలపై 15 రకాల ఛార్జీలు వేస్తున్నారని, బ్యాంకర్లు ఈ ఛార్జీలను తగ్గించాలన్నారు. భూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నామని.. వైసీపీ ప్రభుత్వం 22ఏ పేరుతో భూ వివాదాలు సృష్టించిందని ప్రస్తావించారు. ఇప్పుడీ భూ రికార్డులకు పూర్తి స్థాయిలో భద్రత కల్పిస్తున్నామని తెలిపారు. క్యూఆర్ కోడ్‌తో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇస్తున్నామని తెలిపారు. బ్యాంకర్లు కూడా బ్యాంక్ ఖాతాల కోసం క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రవేశపెడితే బాగుంటుందేమో ఆలోచించాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇదిలావుంటే దావోస్ పర్యటన ముగించుకుని శుక్రవారం అమరావతికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. వచ్చీరాగానే నేరుగా సచివాలయానికి చేరుకుని రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశానికి హాజరయ్యారు. వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.2.96 లక్షల కోట్ల మేర రుణాలను బ్యాంకర్లు అందజేశారు. అలాగే కౌలు రైతులకు రూ.1,490 కోట్ల మేర వ్యవసాయ రుణాలిచ్చారు. ఎంఎస్ఎంఈలకు రూ. 95,714 కోట్ల మేర రుణాలను బ్యాంకర్లు జారీచేశారు. ఈ సమావేశంలో అమరావతిని ఫై÷నాన్షియల్ హబ్‌గా తీర్చిదిద్దే అంశంపై సీఎం చంద్రబాబు చర్చించారు. రాజధానిలో సెంట్రల్ బిజినెస్ డిస్టిక్ట్ర్ ఏర్పాటుపై బ్యాంకర్లతో చంద్రబాబు సమాలోచనలు జరిపారు.అంతేకాకుండా.. ఏపీ టిడ్కో రుణాలు, డ్వాక్రా సంఘాల లింకేజీ, కేంద్ర పథకాలు, స్టార్టప్‌లకు బ్యాంకుల సహకారం వంటి కీలక అంశాలపై సీఎం సమీక్షించారు. ఈ సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, చీఫ్ సెక్రెటరీ విజయానంద్, యూనియన్ బ్యాంక్ ఎండీ, ఆర్‌బీఐ ప్రాంతీయ డైరెక్టర్, నాబార్డు జీఎం తదితరులు హాజరయ్యారు. అలాగే వివిధ బ్యాంకుల ప్రతినిధులు, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ డైరెక్టర్లు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# కేరళలో కొత్త రైళ్లకు ప్రధాని మోదీ పచ్చజెండా.

తిరువనంతపురం **జనవరి 23,( రిపబ్లిక్ న్యూస్):-** ప్రధాని నరేంద్ర మోదీ కేరళలో కొత్త రైల్వే సేవలకు ఈరోజు పచ్చజెండా ఊపారు. తిరువనంతపురం నుంచి మూడు కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు ఒక ప్యాసింజర్ రైలును ఆయన ప్రారంభించారు. దేశంలో రైల్వే కనెక్టివిటీని ఆధునికీకరించే ప్రయత్నాల్లో భాగంగా ఈ కొత్త సర్వీసులను అందుబాటులోకి తెచ్చారు.

కొత్తగా ప్రారంభించిన వాటిలో తిరువనంతపురం-చర్లపల్లి, నాగర్‌కోయిల్-మంగళూరు, తిరువనంతపురం-తాంబరం అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి. వీటితో పాటు త్రిస్సూర్-గురువాయూర్ మధ్య కొత్త ప్యాసింజర్ రైలును కూడా ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం ఈ రైళ్లు తమ గమ్యస్థానాలకు బయలుదేరాయి. ఈ నాలుగు సర్వీసులను దక్షిణ రైల్వే నిర్వహించనుంది.తిరువనంతపురం-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను కలుపుతూ ప్రయాణిస్తుంది. ఇది తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు ఎంతగానో ప్రయోజనం చేకూర్చనుంది. అలాగే, తిరువనంతపురం-తాంబరం రైలు తమిళనాడులోని పారిశ్రామిక, విద్యా కేంద్రాలకు అనుసంధానంగా ఉంటుంది.

అమృత్ భారత్ రైళ్లను సామాన్యులకు తక్కువ ధరలో మెరుగైన సౌకర్యాలు అందించేలా రూపొందించారు. ఇవి నాన్-ఏసీ రైళ్లు అయినప్పటికీ, వీటిలో ప్రయాణికుల భద్రత కోసం ప్రతి కోచ్‌లో సీసీటీవీ కెమెరాలు, ప్రతి సీటుకు ఫోన్ చార్జర్ సాకెట్, బాటిల్ హోల్డర్ వంటి వసతులు కల్పించారు. కోచ్‌లు విశాలంగా, సౌకర్యవంతంగా ఉన్నాయని ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు. సంప్రదాయ రైళ్లకు, ప్రీమియం రైళ్లకు



మధ్య అంతరాన్ని తగ్గించి, తక్కువ ఛార్జీలతో మెరుగైన ప్రయాణ అనుభూతిని అందించడమే ఈ రైళ్ల లక్ష్యమని రైల్వే అధికారులు తెలిపారు.

### ఇక తమిళనాడు ఎన్‌డీఏతోనే: తమిళనాడు, కేరళలో ప్రచారానికి ప్రధాని శ్రీకారం

దక్షిణాదిన ఇంతవరకు బీజేపీని ఆదరించని తమిళనాడు, కేరళల్లో ప్రధాని మోదీ శుక్రవారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని లాంఛనంగా ప్రారంభించారు. పాలక పార్టీలు/కూటములపై విరుచుకుపడ్డారు. ప్రధానంగా తమిళనాడులో డీఎంకే టైమైపోయిందన్నారు. అవినీతి డీఎంకే ప్రభుత్వానికి వీడ్కోలు పలకాలని రాష్ట్ర ప్రజలు నిర్ణయించేశారని తెలిపారు. ఇక తమిళనాడు ఎన్‌డీఏతోనే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. చెన్నై సమీపంలోని మదురాంతకంలో జరిగిన భారీ బహిరంగ సభలో మోదీ ప్రసంగించారు. 'డీఎంకే ప్రభుత్వ నిష్క్రమణకు కౌంట్‌డౌన్ మొదలైంది. ఇది అవినీతి, మాఫియా, నేరాల (కరప్షన్-మాఫియా-క్రైం(సీఎంసీ) సర్కారు. అది ఒక కుటుంబాన్ని మాత్రమే సేవిస్తోంది. ఈ పార్టీలో ఎదగాలంటే.. వారసత్వం, అవినీతి, మహిళలపై అసభ్య వ్యాఖ్యలు, భారత సంస్కృతిని తూలనాడడం.. ఇవే మార్గాలు' అని ధ్వజమెత్తారు. సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ పేరు ప్రస్తావించకుండా ఈ వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు అభివృద్ధికి కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం ఎంతో చేసిందని ప్రధాని అన్నారు. 2014కి ముందు కేంద్ర ప్రభుత్వంలో కాంగ్రెస్, డీఎంకే భాగస్వాములుగా ఉన్నప్పుడు విడుదలైన నిధుల కంటే 3 రెట్ల నిధులను తన ప్రభుత్వం తమిళనాడుకు ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో ఎంత అవినీతి జరుగుతోందో, ఆ డబ్బు ఎవరి జేబుల్లోకి చేరుతోందో చిన్నపిల్లలకు కూడా తెలుసన్నారు. స్టాలిన్ జమానాలో డ్రగ్స్, మద్యం మాఫియా మాత్రమే పురోగతి సాధించాయని చెప్పారు. రాష్ట్ర ప్రజలు డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మిత్రపక్షం అన్నాడీఎంకే అధినాయకురాలు, దివంగత మాజీ సీఎం జయలలితను ప్రశంసించారు. ఆమె హయాంలో శాంతిభద్రతలు భేషుగ్గా ఉండేవని.. మహిళలకు సంపూర్ణ రక్షణ ఉండేదని తెలిపారు. మదురైలో తిరుప్పన్‌కుండ్రం కొండపై దీపోత్సవానికి సంబంధించిన వివాదాన్ని కూడా ప్రధాని ప్రస్తావించారు. భక్తులకు బీజేపీ మద్దతుగా నిలువగా.. డీఎంకే మాత్రం ఓటుబ్యాంకు రాజకీయాలకు ప్రాధాన్యమిచ్చిందని విమర్శించారు. ఈ సభలో అన్నాడీఎంకే అధినేత పళనిసామి, ఏఎంఎంకే చీఫ్ టీటీవీ దినకరన్, పీఎంకే అధినేత అన్బుమణి రామ్‌దాస్ తదితర మిత్రపక్షాల నేతలు పాల్గొన్నారు.

# ఏడు గంటలు కేటీఆర్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

అంశాలపై సిట్ కేటీఆర్‌పై ప్రశ్నల వర్షం కురిపించింది. ఫోన్‌ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరు కావాలంటూ సిట్ ఇచ్చిన నోటీసు మేరకు శుక్రవారం ఉదయం 10:50 గంటల ప్రాంతంలో జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయానికి కేటీఆర్ భారీ ర్యాలీగా చేరుకున్నారు. బంజారాహిల్స్‌లోని బీఆర్ఎస్ కార్యాలయం నుంచి పలువురు నాయకులు భారీ సంఖ్యలో కార్యకర్తలతో కేటీఆర్ ఊరేగింపుగా రావడంతో జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయానికి 200 అడుగుల దూరంలోనే కార్యకర్తలు, ఇతర నాయకులను పోలీసులు ఆపేశారు.

కేవలం కేటీఆర్ కారును మాత్రమే ఏసీపీ కార్యాలయంలోకి అనుమతించారు. దాంతో పెద్ద ఎత్తున పోలీసులకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేస్తూ రోడ్డు మీదనే బైటాయించారు. ఏసీపీ కార్యాలయంలోకి ప్రవేశించిన కేటీఆర్‌ను అప్పటికే వేచి ఉన్న సిట్ అధికారులు ఆయనను ప్రత్యేక గదిలో కూర్చోబెట్టి కొద్ది సేపటి తర్వాత ప్రశ్నించడం ప్రారంభించారు. ఈ విచారణలో డీసీపీలు రితురాజ్, నారాయణ్‌రావు, ఏసీపీలు వెంకటగిరి, శ్రీధర్ తదితరులు పాల్గొనగా.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నగర స్పెషల్ బ్రాంచ్ జాయింట్ కమిషనర్ విజయ్ కుమార్ కూడా పాల్గొన్నారు. ముఖ్యంగా రూ.12 కోట్లు విలువ చేసే ఎలక్టోరల్ బాండ్స్‌ను సంధ్య శ్రీధర్ నుంచి అప్పటి టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావు ద్వారా ఒత్తిడి తీసుకొచ్చి మీరు వసూలు చేసింది నిజమేనా? అంటూ ప్రశ్నల వర్షాన్ని సిట్ అధికారులు ప్రారంభించినట్టు తెలిసింది. ఈ విధంగా ఎన్ని కోట్ల రూపాయలను ఎలక్టోరల్ బాండ్స్ పేరిట సేకరించారు, అందుకు మీరు ఎస్ఐబీకి చెందిన కొందరు అధికారుల సహకారాన్ని తీసుకున్న మాట నిజమేనా అని కూడా ప్రశ్నించినట్టు సమాచారం.

అలాగే సిరిసిల్లలో ఫోన్‌ట్యాపింగ్ వార్‌రూమ్‌ను ఏర్పాటు చేసి అక్కడి నుంచి కొన్ని ఫార్మాస్యూటికల్ కంపెనీలు, మరికొందరు వ్యాపారవేత్తలు, సినీ సెలెబ్రిటీల ఫోన్‌ట్యాపింగ్‌లకు పాల్పడింది నిజమేనా అని కూడా సిట్ ప్రశ్నించినట్టు తెలిసింది. అయితే ఏయే సినీనటులు నేను బెదిరించినట్టు మీకు ఫిర్యాదు చేశారని కేటీఆర్ అధికారులను ఎదురు ప్రశ్నించినట్టు సమాచారం. అందుకు మా ప్రశ్నలు అవునా, కాదా అని సమాధానమివ్వండని సిట్ అధికారులు కేటీఆర్‌ను అడిగినట్టు తెలిసింది. అదే సమయంలో, రాధాకిషన్‌రావుకు మీరు కొన్ని ఫోన్ నెంబర్లను పంపించి ట్యాపింగ్ చేయాలని చెప్పారట కదా అనే ప్రశ్నకు.. అలా చెప్పినట్టు ఆయన చెప్పారా అంటూ కేటీఆర్ ఎదురు ప్రశ్నించినట్టు సమాచారం. కాగా పోలీసు అధికారులతో నాకు సంబంధమేమిటని కేటీఆర్ ప్రశ్నించగా.. మరి రాధాకిషన్‌రావు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావులకు పలుమార్లు మీరు ఫోన్ చేసినట్టుగా ఉంది కదా అని సిట్ అధికారులు ప్రశ్నించినట్టు తెలిసింది. అదే సమయంలో ఒక అధికారి కేటీఆర్ ముందు కొందరి పేర్ల జాబితాను ఉంచి వీరంతా మీకు తెలుసా అని ప్రశ్నించగా.. రాజకీయ నాయకుడిగా చాలా మంది కలుస్తారు, మాట్లాడుతారు అందరినీ గుర్తు పెట్టుకోలేం కదా అని ఆయన సమాధానమిచ్చినట్టు సమాచారం.

మధ్యాహ్నం 2-3 గంటల వరకు భోజన విరామం ఇచ్చాక.. సాయంత్రం 6.15 గంటల వరకు కేటీఆర్‌కు పలు ప్రశ్నలను సిట్ అధికారులు సంధించినట్టు తెలిసింది. కొన్నింటికి సమాధానమిచ్చిన కేటీఆర్ మరికొన్ని ప్రశ్నలకు ఎదురు ప్రశ్నలు వేస్తూ పోయారని సమాచారం. మొత్తమ్మీద ఏడు గంటలకు పైగా కేటీఆర్‌ను విచారించిన సిట్ అధికారులు.. ఆ సమాచారాన్ని పూర్తిగా రికార్డు చేసినట్టు తెలిసింది. చివరగా విచారణ కొనసాగుతున్నదనీ, అవసరమైతే మరోసారి పిలుస్తామని సిట్ అధికారులు కేటీఆర్‌కు తెలిపి పంపించివేశారని సమాచారం. సాయంత్రం 6.30 గంటల ప్రాంతంలో జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయం నుంచి వెలుపలికి వచ్చిన కేటీఆర్‌ను చూసి, బయట వేచి ఉన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద పెట్టున 'కేటీఆర్ జిందాబాద్', 'పోలీస్ డౌన్ డౌన్' అంటూ నినాదాలు చేశారు. వారి నినాదాల మధ్య కారెక్కిన కేటీఆర్.. తన కాన్వాయ్ తో వెళ్లారు.

## డబ్ల్యూహెచ్‌వో నుంచి వైదులుగుతున్నట్లు అమెరికా ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

కొవిడ్ మహమ్మారిని అదుపు చేయడంలో, సంస్కరణలను అమలుచేయడంలో డబ్ల్యూహెచ్‌వో విఫలమైందని అమెరికా ఆరోగ్య, మానవ సేవల విభాగం తెలిపింది. ఇకపై డబ్ల్యూహెచ్‌వోకు అమెరికా నుంచి వచ్చే అన్నిరకాల నిధులు నిలిపివేస్తున్నామని.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దాని అన్ని కార్యాలయాల నుంచి యూఎస్ సిబ్బందిని వెనక్కి పిలిపించినట్లు వెల్లడించింది. ఈ సంస్థకు సంబంధించిన సాంకేతిక కమిటీలు, వర్కింగ్ గ్రూపుల నుంచి కూడా తప్పుకుంటున్నట్లు తెలిపింది. అయితే ఇకనుంచి పరిమిత పరిధి మేరకు డబ్ల్యూహెచ్‌వోతో కలిసి పనిచేయనున్నట్లు యూఎస్ ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. అయితే డబ్ల్యూహెచ్‌వో నుంచి అగ్రరాజ్యం వైదొలిగే సమయానికి అమెరికా దానికి 260 మిలియన్ డాలర్ల (రూ.2,382 కోట్లు) బకాయిలను చెల్లించాల్సి ఉందని బ్లూమ్‌బెర్గ్ నివేదికలు వెల్లడించాయి. ఈ విషయంపై డబ్ల్యూహెచ్‌వో అధికారులు మాట్లాడుతూ.. సంస్థ నుంచి తప్పుకుంటున్నట్లు అమెరికా వెల్లడించగానే సరిపోదని.. సంస్థకు బకాయిపడిన 260 మిలియన్ డాలర్లను చెల్లించేవరకు డబ్ల్యూహెచ్‌వో నుంచి యూఎస్ ఉపసంహరణ పూర్తి కాదన్నారు. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెల్లించాల్సిన బకాయిలపై అమెరికా అధికారిక వర్గాలు స్పందిస్తూ.. సంస్థ నుంచి వైదొలగడానికి ముందు బకాయిలను పూర్తిగా చెల్లించాలనే చట్టబద్ధమైన నియమమేమీ లేదన్నారు.

# డా. సాయి సుధీర్ నిబద్ధతకార్యదక్షతకు గుర్తింపే
# యూనివర్సిటీ రిజిస్ట్రార్ పదవి

### డాక్టర్ కె. చిట్టి నరసమ్మ, ప్రిన్సిపల్, కర్నూల్ మెడికల్ కాలేజీ




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 23)**
ఫోరెన్సిక్ మెడిసిన్ & టాక్సీకాలజీ విభాగాధిపతి, కర్నూల్ మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్‌గా సేవలందించిన డాక్టర్ సాయి సుధీర్ నిబద్ధత, కార్యదక్షతకు గుర్తింపుగా రాష్ట్రస్థాయి ఉన్నత పదవి అయిన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ పదవి లభించిందని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ తెలిపారు.
శుక్రవారం కర్నూల్ మెడికల్ కాలేజీ కౌన్సిల్ హాల్‌లో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా నియమితులైన డాక్టర్ సాయి సుధీర్ కి కాలేజీ తరఫున ఘనమైన సన్మానవీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా డాక్టర్ చిట్టి నరసమ్మ మాట్లాడుతూ, డాక్టర్ సాయి సుధీర్ వైస్ ప్రిన్సిపల్‌గా తనకు ఎంతో సహకారం అందించారని, ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగ ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో నిలబెట్టారని కొనియాడారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా కూడా తప్పకుండా ఉత్తమ సేవలందించి మంచి పేరు తీసుకువస్తారని అభినందించారు. ఏడిఎంఈ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన చిన్నటేకూరు బస్సు ప్రమాదం సందర్భంలో డాక్టర్ సాయి సుధీర్ విభాగం అందించిన సేవలు ఎప్పటికీ మరువలేనివని తెలిపారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా మంచి పేరు తెచ్చుకోవాలని, కర్నూల్ మెడికల్ కాలేజీకి, ప్రభుత్వ ఆసుపత్రికి పూర్తి సహకారం అందించాలని ఆకాంక్షించారు.సన్మాన గ్రహీత డాక్టర్ సాయి సుధీర్ మాట్లాడుతూ,రిజిస్ట్రార్ పదవి తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. కర్నూల్ మెడికల్ కాలేజీ తనకు జన్మస్థానం లాంటిదని, తాను ఇక్కడే చదివానని, తన కుటుంబ సభ్యులలో అనేక మంది ఇదే కాలేజీలో విద్యనభ్యసించారని గుర్తు చేసుకున్నారు. సహచరులతో ఏర్పడిన భావోద్వేగ బంధం ఎప్పటికీ మరువలేనిదని తెలిపారు. రిజిస్ట్రార్‌గా యూనివర్సిటీ గౌరవాన్ని నిలబెడతానని, ఎట్టి పరిస్థితుల్లోనూ చెడ్డ పేరు రానివ్వనని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలోరీజినల్ ఐ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సత్యనారాయణ రెడ్డి,స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్, వైస్ ప్రిన్సిపల్ & కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ సింధియా శుభప్రద,విభాగాధిపతులు డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ రేవతి, డాక్టర్ రాజేష్, డాక్టర్ బాలిస్వరి, డాక్టర్ శివకుమార్, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ మోహన్ రెడ్డి, డాక్టర్ రామకృష్ణ నాయక్, డాక్టర్ అనంత్, డాక్టర్ ముత్యశ్రీ, డాక్టర్ రామ్ బాలాజీ నాయక్, డాక్టర్ ఎస్. లక్ష్మి,ఏపీ జిడిఏ ప్రెసిడెంట్ డాక్టర్ బ్రహ్మాజీ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు






**చిప్పగిరి, జనవరి, 23,( రిపబ్లిక్ న్యూస్)**
చిప్పగిరి స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు యువ నాయకుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను శుక్రవారం టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. యువ నాయకుడు వైకుంతం సాయి దినేష్, మండల కన్వీనర్ కొండ పురుషోత్తం, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కొండ రామాంజనేయులు, మాజీ జెడ్పిటిసి మీనాక్షి నాయుడు, సర్పంచ్ దాసరి గోవిందరాజులు, ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నారా లోకేష్ కు శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం నగరడోన గ్రామం నుండి సాగునీటి అధ్యక్షుడు నగరడోన కిష్టప్ప ఆధ్వర్యంలో 30 బైకులతో, కుందన గుర్తి సర్పంచ్ కొండా పురుషోత్తం ఆధ్వర్యంలో 30 బైకులు, మాజీ జెడ్పిటిసి మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో 30 బైకులు, ఆలూరు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు, ఆలూరు లో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి ఆలూరు ఇన్‌చార్జి వైకుంతం జ్యోతి, వైకుంతం ప్రసాద్ కేక్ కట్ చేసి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని, పరిశ్రమలు, ఉపాధి అవకాశాల కల్పన, విద్యా రంగ సంస్కరణలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా యువత, రైతులు, మహిళల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నారా లోకేష్ దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ నేమకల్ షేక్షావలి, ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బిల్లేకల్ వెంకటేష్, దేగుల పాడు సర్పంచ్ నీలకంఠ, ఆలూరు మండల కన్వీనర్ శీనప్ప యాదవ్, రామదుర్గం తిమ్మయ్య, యువ నాయకుడు సోము నాయుడు, నగరడోన సొట్టన్న గారి నాగార్జున, కోట్ల వెంకటేష్, కమ్మ సీనా,ఎం. రమేష్, ఎం, రాయుడు, ఎం. దేవానంద్, బోయ వంద్రయ్య, గొల్ల పంపాపతి, బోయ మల్లయ్య, సిటీ మన్న గారి చిన్న రెడ్డి, బెల్టోనా సీనా, కరివేముల గోవిందు, ఏరూరు నరసింహులు, బంటన హల్ సురేష్, చిప్పగిరి సురేంద్ర చౌదరి, వైకుంఠ వెంకటేశ్వర్లు, అశోక్ యాదవ్, సంఘాల చంద్ర, రఘునాథ్, పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీని రద్దు చేసే కుట్ర చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

### గత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి,

**విబి జీ రాం జీ పేరును రద్దు చేయాలి,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న డిమాండ్ ,**




**ఓర్వకల్ ప్రతినిధి, జనవరి 23, (రిపబ్లిక్ న్యూస్)**
శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండల కేంద్రంలోని గ్రామంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కరపత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న సభ్యులు రామకృష్ణ శివకుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గ్రామీణ పేదలకు ఒక వరం లాంటిదని అలాంటి చట్టాన్ని పూర్తిగా మార్పు చేసి నిర్వీర్యం చేయడం దుర్మార్గమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు ఈ పథకం వల్ల గ్రామీణ పేదలు చిన్నా స్వర్ణకారు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెంది వలసలు నివారించబడుతున్నాయని అన్నారు కరోనా టైంలో గ్రామీణ పేదలందరూ ఈ పథకం ద్వారా ఉపాధి పొంది బయటపడ్డారని అన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి ఉపాధి హామీ చట్టాన్ని గత ఉపాధి చట్టాన్ని కొనసాగించాలని 200 రోజులు పనులు 600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో గ్రామీణ పేదలు రైతుల ఆగ్రహానికి కేంద్ర ప్రభుత్వం గురికాక తప్పదని విమర్శించారు

# కర్నూలులో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

### జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నేతలు, కార్యకర్తల సందడి




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 23)**
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు కర్నూలు జిల్లాలో ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుడిశ క్రిష్ణమ్మ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.
ఈ వేడుకల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగరాజు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ వి.కమ్మింగ్, ఆకెపోగు ప్రభాకర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ముందుగా పార్టీ కార్యాలయంలో భారీ కేక్‌ను కట్ చేసి, కార్యకర్తలు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నారా లోకేష్ క్రమశిక్షణ, సేవాభావంతో యువతకు ఆదర్శంగా నిలుస్తున్న నాయకుడని కొనియాడారు. కార్యకర్తల సంక్షేమానికి భీమా, ఆర్థిక సహాయం వంటి కార్యక్రమాలతో అండగా నిలుస్తున్నారని తెలిపారు. విద్యామంత్రిగా పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టి రాష్ట్రాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతున్నారని ప్రశంసించారు.
నారా లోకేష్ రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించి, రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తూ కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి



**కర్నూల్ ప్రతినిధి, జనవరి 23, (రిపబ్లిక్ న్యూస్)**
నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి, నేతాజీసుభాష్ చంద్రబోస్ 130 వ జయంతిని కర్నూల్ తాలూకా పోలీస్ స్టేషన్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ కి పూలమాలలు వేసి నివాళు లర్పించిన కర్నూల్ తాలూకా పోలీస్ స్టేషన్ ఎస్ఐ , పి.మోహన్ కిషోర్ రెడ్డి,2వ ఎస్ఐ ఆంజనేయులు అలాగే రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఏ ఆనంద్ నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితాన్ని ,క్రమశిక్షణను, అలవర్చుకొని "నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వేచ్ఛనిస్తాను అన్న పిలుపును జ్ఞాపకం చేశారు,అలాగే ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నడవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్రనాథ్, ప్రగతిశీల విద్యా సంఘం జిల్లా అధ్యక్షులు అయ్యన్న, ఆంధ్రప్రదేశ్ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు సురేందర్ యాదవ్ నాయకులు అయ్య స్వామి, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు

# సేవా భావంతోనే నిజమైన జన్మదినం

### పేద విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేసిన వహీద్ హుస్సేన్



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 23)**
మన రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ వహీద్ హుస్సేన్ తన కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా అనంతరం పుల్లారెడ్డి విద్యాసంస్థల సమీపంలోని విద్యాపీఠం స్కూల్‌లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పరీక్షా ప్యాడ్లు, పలకలు, పెన్సిళ్లు తదితర విద్యా సామగ్రిని వహీద్ హుస్సేన్ స్వయంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆనందోత్సాహాలను నింపింది.మీడియా ప్రతినిధులతో మాట్లాడిన వహీద్ హుస్సేన్, నారా లోకేష్ విద్యాభివృద్ధి, ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తూ నిరంతరం కృషి చేస్తున్న దూరదృష్టి గల నాయకుడని ప్రశంసించారు. తన పుట్టినరోజున కూడా వ్యక్తిగత వేడుకలకు ప్రాధాన్యం ఇవ్వకుండా, దావోస్‌లో రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి శ్రమిస్తున్న నాయకత్వం లోకేష్ కే సాధ్యమని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఆందోల్ జోగిపేట్ మున్సిపల్ పీఠం కైవసం చేసుకోవాలి

**- పార్టీ మాజీ కౌన్సిలర్ గా బాధ్యతలు చేపట్టి**

**- ప్రస్తుతం పార్టీని ముందుకు నడపడంలో కీలక పాత్రధారుడిగా మీ చిట్టి బాబు**



**అందోల్ జనవరి 23 ( రిపబ్లిక్ న్యూస్)**
అందోల్ నియోజకవర్గం లో 10 సంవత్సరాల కష్ట కాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ జోగిపేటలో ఈరోజు అధికారంలో ఉండడం ఉంది అంటే అది చిట్టిబాబు ఆయన కృషి ఎంతో గొప్పదని చెప్పక తప్పదు 10 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ అధికారం లేకున్నా సేవా కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాలు, రాస్తారోకో ధర్నాలు ఇలా ఎన్నో పేద ప్రజలకు అండగా ఉండి నేనున్నానని జోగిపేట ను కాంగ్రెస్ పార్టీ ఈరోజు ముందు అంజాలో ఉంచాడు. అధిష్టానం కష్ట కాలంలో ఎవరు ఉన్నారు పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు ఎవరు ఉన్నారు అలా గుర్తించి అధిష్టానం కష్ట కాలంలో ఉన్న నాయకుడికి జనం ఎప్పుడూ అందుబాటులో ఉన్న వ్యక్తి చిట్టి బాబు అని ప్రజలు అంటున్నారు. ప్రజల ఆశీర్వాదం చిట్టిబాబుకు ఎప్పుడూ ఉంటుందని ఈ మున్సిపల్ ఎలక్షన్లో భారీ మెజార్టీతో గెలిపించి చైర్మన్ పీఠం పై కూర్చోబెడతామని వార్డ్ ప్రజలు అంటున్నారు. ఆపదలో ఆదుకునేనాయకుడే మాకు కావాలని నామమాత్రపు నాయకులు మాకు అవసరం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కొండగట్టు ఆలయం ఈవో శ్రీకాంత్ రావు పై చర్యలు తీసుకోవాలి అని అర్చకుల నిరసన



**జగిత్యాల జిల్లా జనవరి 23( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం ఎదుట అర్చకులు బైటాయించి తమ నిరసన వ్యక్తం చేశారు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా వారు ఆలయం ఎదుట బైటాయించారుఓ రాజకీయ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఒకేసారి గుంపులుగా ఆలయంలోకి ప్రవేశించడంతో ఈవో అర్చకులను మందలించినట్లుగా తెలుస్తోంది. దీంతో వారి మధ్య వివాదం తలెత్తడంతో అర్చకులు ఆలయం ఎదుట బైటయించి ఈవో దౌర్జన్యం నశించాలి అని, అర్చకులకు తగిన గౌరవం ఇవ్వాలని నినాదాలు చేశారు. ఆలయ పరిపాలనలో సమగ్ర మార్పులు చేసి ఈవో పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశరు

## రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు





**గుత్తి జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్)**

అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం గుత్తి పట్టణం వెంకట శివుడు యాదవ్ స్వగృహం నందు శ్రీ నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ తోపాటు గుత్తి మండలం టీడీపీ నాయకులు హాజరు వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ లోకేష్ సాగించిన యువగళం పాదయాత్ర ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనిలిచిపోయింది

రాష్ట్రాభివృద్ధికి పాదయాత్ర అనుభవాలు చాలా ఉపయోగపడుతున్నాయి. రాబోయే రోజుల్లో లోకేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతిపథంలో ముందుకు వెళుతుందని, కార్యకర్తల సంక్షేమం కోసం లోకేష్ చేసిన సేవలు కార్యకర్తలు మరచిపోరని తెలిపారు గతంలో పెట్టుబడుల కోసం దావోస్ సదస్సు వెళ్లకుండా వైస్సార్సీపీ నాయకులు అక్కడ చలి ఎక్కువగా ఉంటుందని



కొంటి సాకులు చెప్పారు కానీ అదే మా నాయకుడు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు 75 సంవత్సరాల వయసులో కూడా చలిని లెక్కచేయకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం పెట్టబడుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు అదే విధంగా తన పుట్టిన రోజున కూడా దావోస్ లో పర్యటిస్తూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని పెట్టుబడులు కోసం నిరంతరం కష్టపడుతున్న వ్యక్తి నారా లోకేష్ బాబు నారా లోకేష్ బాబు గారు రాష్ట్ర విద్య రంగానికి , వ్యవసాయ రంగానికి ,పరిశ్రమలు రంగానికి ముఖ్యంగా యువత భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడుతూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకున్న వెళుతున్న వ్యక్తి మన నారా లోకేష్ బాబు అని తెలపడం జరిగింది గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసి వదిలి వెళ్ళిపోతే ఎన్డీఏ కూటమి ఏర్పడిన తర్వాత మన నారా లోకేష్ బాబు గారు అహర్నిశలు కష్టపడుతూ ఈ 18 నెలల్లో నే రాష్ట్రానికి అభివృద్ధి బాటలు వేసారు ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ పవన్ కుమార్ యాదవ్ సుధాకర్ నాయుడు మాజీ సర్పంచ్ సుంకన్న రామాంజి పులికొండ ఎస్ఎం భాష సరోజమ్మ నిజాం శేఖర్, అరుణ్ గుత్తి మండలం టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరైనారు

## పక్క రాష్ట్రమైన తమిళనాడు కృష్ణగిరి జిల్లా వేపపన పల్లి లో ఘనంగా వాస్తు జ్యోతిష్య సంఖ్యాశాస్త్ర మహాసభ




**చిత్తూరు జిల్లా (జనవరి 23) (రిపబ్లిక్ న్యూస్)** వేపనపల్లి చౌడేశ్వరి కళ్యాణ మండపం నందు బి సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఐదు సంవత్సరపు వాస్తు జ్యోతిష్య సంఖ్య శాస్త్రం మహాసభ నిర్వహించారు ఈ సభలో మూడు రాష్ట్రాలకు చెందిన శాస్త్రీయ పండితులు హాజరయ్యారు వాస్తు గణపతి, వేణుగోపాల్ సభను ద్వేషి మాట్లాడుతూ వాస్తు శాస్త్రాల యొక్క ప్రయోజనాల గురించి సభలో వివరించడం జరిగింది హిందూ సంప్రదాయాలను, అంతరించి పోయి సంప్రదాయాలు మారిపోతున్నాయి, ఈ తరుణంలో ప్రజలకు గుర్తిస్తున్నారు వాస్తు శాస్త్రాలు తృతీయయుగం, ద్వాపరయుగం ఉన్నాయని కొన్ని ఉదాహరణలు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమానికి ఆంధ్ర తమిళనాడు కర్ణాటక మూడు రాష్ట్రాల ప్రజలు పండితులు హాజరయ్యారు

## గుట్టపాడు గ్రామంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా



**ఓర్వకల్ ప్రతినిధి, జనవరి 23, (రిపబ్లిక్ న్యూస్)**ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఓర్వకల్ మండలం గుట్టపాడు గ్రామంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించరు గుట్టపాడు సర్పంచ్ చీ.మోహన్ రెడ్డి టీడీపీ యూత్ లీడర్ ధనుంజయ రెడ్డి సమక్షంలో నారా లోకేష్ పుట్టినరోజు ను గుట్టపాడు గ్రామంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు టీడీపీ కార్యకర్తలు అభిమానులుపాల్గొన్నారు

# ఓటరే ప్రజాస్వామ్యానికి పునాది

### జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతిజ్ఞ కార్యక్రమం

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 23)**

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ జిల్లా పోలీసు కార్యాలయ పరిధిలోని పరేడ్ మైదానంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ మాట్లాడుతూ, ఓటరే ప్రజాస్వామ్యానికి అసలైన శక్తి అని, దేశ భవిష్యత్తును నిర్ణయించేది ఓటు ఒక్కటేనని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

అలాగే ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు ప్రతి ఎన్నికల్లో



తన ఓటు హక్కును వినియోగించుకోవడం బాధ్యతగా భావించాలన్నారు. ఓటు వినియోగమే మంచి సమాజ నిర్మాణానికి పునాది అవుతుందని స్పష్టం చేశారు.

అనంతరం జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బందితో ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, ఎటువంటి



ఒత్తిడులకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా ఓటు వేయాలనే ఉద్దేశంతో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఐలు నారాయణ, జావేద్, ఆర్ఎస్ఐలు, సివిల్, ఎఆర్ విభాగాల అధికారులు, జిల్లా పోలీసు కార్యాలయ మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి అండ

### -వైసీపీ జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి

**ఎమ్మిగనూరు, జనవరి, 23,(రిపబ్లిక్ న్యూస్)**



పార్టీ కి కార్యకర్తలే అండ అని అందుకే కింది స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసే దిశగా పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చక్కటి ప్రణాళిక రూపొందించారని జిల్లా పార్టీ అధ్యక్షులు యస్ వీ మోహన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జీ రాజీవ్ రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక, పార్లమెంట్ కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం విశాలగార్డెన్ లో నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పార్టీ ప్రజలకు అండగా నిలవాలన్న ధృఢ సంకల్పంతో దాదాపు ఏడు విభాల్లో ప్రతినిధులకు భాద్యత అప్పగించి వారి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సైతం పార్టీ కార్యక్రమాలు, గతంలో వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు చేసిన విధానం అలాగే ఎన్నికల్లో అమలు కాని హామీలతో గద్దెనెక్కిన కూటమి సర్కారు డబుల్ ఇంజన్ సర్కార్ ట్రబుల్ సర్కార్ గా మారిన తీరు ప్రతి గడప చేర్చాలని సూచించారు. గత ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేస్తుంటే రాష్ట్ర శ్రీలంకగా మారుతుందని గగ్గోలు పెట్టిన కూటమి నేతలు విద్యా, వైద్యం, వ్యవసాయం తో పాటు ఉపాధిని కూడ తుంగలో తొక్కారని విమర్శించారు. గత ప్రభుత్వంలో వైద్య విద్య పేదలకు అందించేందు 17 మెడికల్ కళాశాల ఏర్పాటు అనుమతులు ఇస్తే దాదాపు పది కళాశాలలను పిపిపి పద్ధతి లో కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం ను వైసీపీ జగన్ పిలుపు మేరకు సమర్థవంతంగా ఎదుర్కోన్నామన్నారు. విషయం ప్రజలకు తెలపాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఎంఎల్ సీ కల్పలతా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, , పార్టీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి రెడ్డి ,, పార్టీ పరిశీలకుడు సురేంద్ర రెడ్డి, మండల కన్వీనర్ బి ఆర్ బసిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కె యస్ రఘు, ఎంపి పి కేసన్న రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి గడ్డ నారాయణ రెడ్డి, నియోజకవర్గ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల భద్రత, డ్రగ్స్ నివారణపై అవగాహన

### కల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీసుల ప్రత్యేక కార్యక్రమం









**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 23)**

మహిళల భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు నాల్గవ పట్టణ సీఐ విక్రమ సింహా, ఈగల్ టీం హెడ్ కానిస్టేబుల్ ఎలిషా ఆధ్వర్యంలో "డ్రగ్స్ వద్దు బ్రో" అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని కల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈగల్ బృందంతో కలిసి నిర్వహించారు.

మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు వివరంగా అవగాహన కల్పించారు.

విద్యార్థులు లేదా ప్రజలకు ఎక్కడైనా సమస్యలు ఎదురైతే తమ భద్రత కోసం డయల్ 100, 112, 1930 వంటి హెల్ప్‌లైన్ నంబర్లకు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలు, వాటి నుంచి ఎలా బయటపడాలనే అంశాలపై కరపత్రాలు పంపిణీ చేసి, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో ఈగల్ సిబ్బంది, సచివాలయం మహిళా పోలీసులు, కర్నూలు నాల్గవ పట్టణ పోలీస్ సిబ్బంది, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖాధికారి కి సన్మానం



**మంత్రాలయం , జనవరి, 23,(రిపబ్లిక్ న్యూస్):**

మంత్రాలయం మండల విద్యాశాఖాధికారి గా బాధ్యతలు స్వీకరించిన నాగభూషణ్ ను ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్ ఆధ్వర్యంలో మండల నాయకులు అరుణ్ ఆచారి, వీరేష్, దివాకర్, నవీన్ లు శాలువ కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని మండల విద్యాశాఖాధికారి ని కోరారు. తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని సమస్యలను తమ దృష్టికి తీసుకుని వస్తే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎంఈవో నాగభూషణం వివరించారు.

## రాష్ట్ర ఐటీ & విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు, కుటుంబం

**పాములపాడు జనవరి 23 రిపబ్లిక్ న్యూస్:-**


పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో మరియు సింగపూర్ దేశంలో రాష్ట్ర ఐటీ & విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదినం సందర్భంగా సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు, ఆయన సతీమణి టేకూరి.రేణుక, కుమారులు టేకూరి.కుందన్ టేకూరి.యువ, మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ ల ఆధ్వర్యంలో అభిమానులు,నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ కేకును కటింగ్ చేసి, ఒకరికి ఒకరు సంతోషంగా తినిపించుకొని, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్జాతీయ సమాధి సేవకుడు & వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత & సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు మాట్లాడుతూ యువగళం సారథి, నవ శాఖానికి వారధి,కార్యకర్తల రక్షకుడు,నేటి యువతరానికి స్ఫూర్తి, భవిష్యత్తు తరాలకు భరోసా, తాత నందమూరి తారక రామారావు తెలుగు తేజం, తండ్రి




ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని రంగాలలో రాష్ట్ర అభివృద్ధి నైజం పుణికి పుచ్చుకున్న యువ నాయకులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి & ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖల మంత్రి వర్యులు నారా లోకేష్ కి జన్మదిన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మీరు, మీ కుటుంబ సభ్యులందరూ నిండు నూరేళ్లు మంచి ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగపూర్ లో ఉన్న రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు, తెలుగు సమాజం ప్రతినిధులు, వేంపెంట గ్రామ నాయకులు మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజు, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ (డీసీ) ఆల్ఫ్రెడ్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్, బొమ్మ రాజేష్, వేమారెడ్డి, యువరాజు, చిన్నస్వామి ఆచారి, మద్దూరు ప్రసాద్, నెంబర్ లక్ష్మన్న, శేషిరెడ్డి, గోవిందయ్య ఆచారి, రమేష్ రెడ్డి, జీవన్న, చాకలి చెన్నయ్య, జనసేన శేషు, శ్రీధర్, ఎర్రసాని రాము, రత్నాకర్, రమణ ఆచారి, ముద్దపాటి ప్రసాద్, సుబ్బారావు, పక్కిరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కూటమితోనే సాధ్యం

**పేదలకు సొంతింటి కల సహకారం**
**పదివేల ఇండ్ల పట్టాలు పంపిణీ**
**మడకశిర ఎమ్మెల్యే మెస్ రాజు**
**జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**
**రుణాల మంజూరు చెక్కు విడుదల**



**శ్రీ సత్య సాయి ప్రతినిధి, జనవరి 23,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమైంది. అందుకు నిదర్శనమే శ్రీ సత్యసాయి జిల్లా మడకశిరలోఎన్నో ఏళ్ల పేదల సొంతింటి కల నేటితో తీరిందని చెప్పవచ్చు. ఎన్ అండ్ డైనమిక్ లీడర్ మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో ముందుకు సాగుతున్న మడకశిర ప్రజా సంక్షేమంలో ముఖ్య పాత్ర పోషించినటువంటి డైనమిక్ లీడర్ ఎమ్మెస్ రాజు ఎన్నో ఏళ్ల సొంతింటి కల నెరవేర్చారు. అందులో భాగంగా శుక్రవారం మడకశిర పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఇళ్లపట్టాలను పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల్ల తిప్పేస్వామి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, హిందూపురం ఎంపీ పార్థసారథి, సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, సినీ హీరో శివ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీ పాలకుల ఇళ్లపట్టాలకు రూ.20 వేలు వసూలు

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రథసారథి మనందరి దిక్సూచి యువ నాయకులు నిరంతరం రాష్ట్ర అభివృద్ధి కోసం పరితపిస్తున్న విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.మడకశిర నియోజకవర్గంలో ఎన్నో ఏళ్ల నుంచి సొంత ఇంటి పట్టాల కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు లబ్ధిదారులైన అర్హులందరికీ 10 వేల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గతంలో వైసీపీ ప్రభుత్వ పాలకుల మాదిరిగా ఇళ్లపట్టాలకు పది వేలు రూ.20 వేలు వసూలు చేయడం జరిగింది. అలా కాకుండా లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ సహకారంతో మండల అధికారులు వీఆర్వో, వీఆర్ఏలు స్థానిక నాయకులను కలుపుకొని అర్హుదారులకు నివేదికను సిద్ధం చేసి ఇళ్ల పట్టాలను మంజూరు చేశారు. నియోజకవర్గం గురించి తెలియని నాకు ముఖ్యమంత్రి చంద్రబాబు యువ నాయకులు లోకేష్ బాబు మడకశిరకు ఎమ్మెల్యే అభ్యర్థిగా పంపిస్తే నన్ను హక్కున చేర్చుకొని గుండుమల తిప్పేస్వామి గారి ఆధ్వర్యంలో ఎన్నికల్లో గెలిపించినందుకు ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేసి పనిచేస్తానన్నారు. నియోజకవర్గానికి పరిశ్రమలు సాగునీరు, తాగునీరు, బైపాస్ కెనాల్, వక్క మార్కెట్, గార్మెంట్స్, పరిశ్రమ , సోలార్ హబ్ , ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలన్నింటిని నెరవేర్చడం జరిగిందన్నారు. ఫిబ్రవరిలో మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలానికి కృష్ణ జలాలను నింపి జల హారతి కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని సోలార్ హబ్ రావడం వల్ల 20 వేల మందికి ఉద్యోగ అవకాశాలు, డిఫెన్స్ పరిశ్రమ రావడం వల్ల వెయ్యి మందికి ఉద్యోగ అవకాశాలు, గార్మెంట్స్ పరిశ్రమ రావడం వల్ల మూడు వేల మంది అక్క చెల్లెమ్మలకు ఉద్యోగ అవకాశాలు రావడం జరిగిందన్నారు.

### అర్హులైన ప్రతి పేద వాళ్లందరికీ ఇళ్ల పట్టాలు

ఈ కార్యక్రమంలో గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయంలో 2018 సంవత్సరంలో ఇదే వేదికపై యువగళం రథసారథి, భవిష్యత్ కాలంలో కాబోతున్న ముఖ్యమంత్రి యువ నాయకులు నారా లోకేష్ పాల్గొనడం జరిగింది. శుక్రవారం రాష్ట్ర మంత్రి తెలుగుదేశం పార్టీ రథసారథి లోకేష్ బాబు గారి పుట్టినరోజు సందర్భంగా మడకశిర నియోజకవర్గంలో ఉన్న బడుగు బలహీన కుల మతాల అతీతంగా పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద వాళ్లందరికీ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. లబ్ధిదారులందరూ కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని సుస్థిరమైన ప్రభుత్వం కొనసాగితే అభివృద్ధి కార్యక్రమాలు కుంటు పడకుండా నిరంతరాయంగా కొనసాగుతాయని రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీ తరపున కాబోయే ముఖ్యమంత్రి నారా లోకేష్ బాబు గారిని గతంలో ఎన్టీఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత వారి ఆశయాలను ఆకాంక్షలను కొనసాగిస్తాం. రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కోసం నిరంతరం శ్రమిస్తాం.

### అభివృద్దే దేయంగా పెట్టుబడుల వేట

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి గమాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ పాలనలో అనేక అక్రమ కేసులను పెట్టి జైలుకు పంపించి హింసించిన వెనకడుగు వేయకుండా పార్టీలో పనిచేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఆధ్వర్యంలో ఈ సభకు రెండోసారి రావడం చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా పదివేల మందికి ఇళ్ల పట్టాల పంపిణీ వంటి బృహత్తర కార్యక్రమం చేపట్టారు. యువ నాయకులు రాష్ట్ర అభివృద్దే దేయంగా పెట్టుబడుల వేట కొనసాగిస్తూ నిరంతరం శ్రమిస్తున్న లోకేష్ బాబు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలో ఉన్న గొల్ల హట్టి లకు ఎన్ని అవసరమో అన్ని చిన్న కమిటీ హాల్ స్నానపు గదులు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తూ తాను ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని వేరుస్తున్నామన్నారు.



**ఎస్సీ ఎస్టీలకు సబ్సిడీ ద్వారా సోలార్ పలకలు పంపిణీ**

జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ గారు మాట్లాడుతూ సత్య సాయి జిల్లా కలెక్టర్ గా వచ్చినప్పటి నుంచి మడకశిర ప్రాంతానికి మూడు సార్లు రావడం జరిగిందని ఈ వేదిక పైకి గతంలో అందుల టి 20 ప్రపంచ కప్ విజేత లో ప్రధాన పాత్ర పోషించిన మడకశిర ప్రాంత అమ్మాయి దీపిక సన్మాన కార్యక్రమానికి రావడం జరిగిందన్నారు. ఈరోజు లబ్ధిదారులైన వారందరికీ ఇళ్ల పట్టా పంపిణీ కార్యక్రమానికి రావడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ తరపున ఇళ్ల పట్టాలను తయారుచేసిన సిబ్బందిని కలెక్టర్ అభినందించడం జరిగింది. విద్యుత్ చార్జీలను తగ్గించుకోవడానికి వెసులుబాటుగా ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు ఉచితంగా బీసీలకు సబ్సిడీ ద్వారా సోలార్ పలకలు పంపిణీ చేయడం జరుగుతుందని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

### పరిశ్రమలు వస్తే భూముల విలువలు పెరుగుతాయని

సినీ హీరో శివ బాలాజీ గారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి యువ నాయకులు నారా లోకేష్ బాబు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మిత్రుడు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మడకశిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం చూస్తుంటే ఈ ప్రాంతానికి డిఫెన్స్ పరిశ్రమ తీసుకురావడం అంటే అంత ఆషామాషీ విషయం కాదని అందులో భాగంగా డిఫెన్స్ పరిశ్రమ ఎక్కడుంటుందో అక్కడ రక్షణ వ్యవస్థ పటిష్టంగా ఉంటుందని పెట్టుబడులు పరిశ్రమలు అధికంగా వస్తే భూముల విలువలు పెరుగుతాయని తద్వారా రియల్ ఎస్టేట్ పుంజుకుంటుందని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు.



### అంబేద్కర్ భవన నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తాం

ఎంపీపీ పార్థసారథి గారు మాట్లాడుతూ గతంలో మడకశిర నియోజకవర్గానికి చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్ని నియోజకవర్గాల కన్నా ఎక్కువ నిధులు మడకశిర నియోజకవర్గానికి ఇవ్వడం జరిగిందని సూచించారు. అందులో భాగంగా శుక్రవారం యువ నాయకులు నారా లోకేష్ బాబు గారి పుట్టినరోజు సందర్భంగా పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అడిగినట్లు మడకశిర పట్టణంలో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తానని అదేవిధంగా అమరాపురం బస్టాండ్కు నిధులు కేటాయించానని ఇతర నియోజకవర్గాల అన్నింటికన్నా గతం నుంచి ఇప్పటివరకు అత్యధిక నిధులు మడకశిర నియోజకవర్గానికి కేటాయించడం జరిగిందన్నారు.
అనంతరం లబ్ధిదారులైన వాళ్లకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేసి మెప్మా సంఘం తరపున చిరు వ్యాపారస్తులకు రుణాల మంజూరు చేసిన చెక్కును విడుదల చేయడం జరిగింది. ప్రభుత్వం రాయితీలో అందిస్తున్న రూఫ్ సోలార్ కరపత్రాలను విడుదల చేశారు.








# ఏపీ ఉజ్వల భవిష్యత్తుకు లోకేష్ సేవలు ఎంతో అవసరం

**విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**








**అనంతపురం ప్రతినిధి,జనవరి 23,(రిపబ్లిక్ న్యూస్):** యువత భవిష్యత్తుకు బాటలు వేస్తూ, ఉద్యోగ కల్పనే ధ్యేయంగా అడుగులు వేస్తూ ఆంధ్ర రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహాన్ని తీసుకొస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర ఐటీ ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నేడు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల సందర్భంగా విద్యార్థులతో కలిసి ఏర్పాటు చేసిన ప్రత్యేక కేక్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా కట్ చేసి సంబరాలు చేశారు. విద్యార్థులకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### పెట్టుబడుల హబ్ గా నిలవడానికి ప్రధాన కారకుడు

ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర యువత భవిష్యత్ కోసం అహర్నిశలు పరితపించే నాయకుడు మంత్రి నారా లోకేష్ బాబు అని కొనియాడారు. రాష్ట్ర యువతీ యువకుల భవిష్యత్ తోపాటు రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో యువ మంత్రి నారా లోకేష్ ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. ఈరోజు దేశంలోనే ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల హబ్ గా నిలవడానికి ప్రధాన కారకుడు నారా లోకేష్ అని కొనియాడారు. ఈ ఐదేళ్ల కూటమి ప్రభుత్వంలో సుమారు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ఐటీ మంత్రి నారా లోకేష్ ముందుకు పోతున్నారని తెలిపారు. యువ నాయకులు మంత్రి నారా లోకేష్ మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆయురారోగ్యాలతో ఉండి రాష్ట్ర అభివృద్ధికి ఆయన సేవలు అందించాలని కోరుకున్నట్టు తెలిపారు.

### 67 లక్షల కుటుంబాల విద్యార్థులకు రూ.10వేల కోట్లు

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో యువ గళం పాదయాత్రతో టీడీపి పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని తీసుకొచ్చి 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొని రావడానికి యువ నేత మంత్రి నారా లోకేష్ ప్రధాన పాత్ర పోషించారని కొనియాడారు. ఏపీలో యువతకు ఉద్యోగాలు,ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకొచ్చి మిగతా రాష్ట్రాలకు మిన్నగా ఆంధ్రప్రదేశ్ లో విద్యాభివృద్ధి అమలు చేయడానికి మంత్రి నారా లోకేష్ ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుకొనేలా తల్లికి వందనం పథకం ద్వారా రాష్ట్రంలో 67 లక్షల కుటుంబాల విద్యార్థులకు రూ.10వేల కోట్లు ప్రతి ఏటా రూ.15 వేలు ఒకొక్క విద్యార్థి తల్లి ఖాతాలో జమ చేసేలా మంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యేక చొరవతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు.యువ నాయకులు మంత్రి నారా లోకేష్ దేశ ప్రగతికి ,రాష్ట్ర అభివృద్ధికి భవిష్యత్ తరాలకు ఉన్నత స్థాయిలో సేవలు అందించాలని కోరుకొంటూ, మంత్రి నారా లోకేష్ బాబు కు వారు ప్రత్యేకంగా జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ సుబ్బారావు,రమేష్ బాబు, మన్మధేశ్వర్ రెడ్డి ,సంతోష్ కుమార్ రెడ్డి,వైభవ్ డాక్టర్ నట శేఖర్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ అసెంబ్లీ పరిధిలో క్లస్టర్లు ఏర్పాటు

**ప్రతి క్లస్టర్‌కు ఇన్‌చార్జ్, పరిశీలకుల నియామకం -85 సచివాలయాలకు ప్రత్యేకంగా ఇన్‌చార్జ్‌లు**
**పార్టీ కమిటీ, అనుబంధ కమిటీల ఏర్పాటుకు చర్యలు**
**జాబితా విడుదల చేసిన జిల్లా అధ్యక్షులు అనంత, పరిశీలకులు నరేష్‌రెడ్డి**



**అనంతపురం క్లాక్ టవర్, జనవరి 23,(రిపబ్లిక్ న్యూస్):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఆరు క్లస్టర్లు ఏర్పాటు చేశారు. వైసీపీ అధిష్టానం ఆదేశాల మేరకు ప్రతి క్లస్టర్‌కు ఒక పరిశీలకుడు, ఒక ఇన్‌చార్జ్‌ను నియమిస్తూ ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పార్టీ పరిశీలకులు నరేష్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మొత్తం 85 సచివాయాలను కలిపి ఆరు క్లస్టర్లు చేశారు. ఒకటో క్లస్టర్ ఇన్‌చార్జ్‌గా కొండ్రెడ్డి ఓబిరెడ్డి, పరిశీలకుడిగా గౌస్ బేగ్.. రెండో క్లస్టర్ ఇన్‌చార్జ్‌గా లక్ష్మన్న, పరిశీలకుడిగా ఏకేఎస్ ఫయాజ్.. మూడో క్లస్టర్ ఇన్‌చార్జ్‌గా కాగజ్‌ఘర్ రిజ్వాన్, పరిశీలకుడిగా ఆలమూరు శ్రీనివాసరెడ్డి.. నాలుగో క్లస్టర్ ఇన్‌చార్జ్‌గా కోనా రాజారెడ్డి, పరిశీలకుడిగా లింగాల రమేష్.. ఐదో క్లస్టర్ ఇన్‌చార్జ్‌గా గోగుల రాధాకృష్ణ, పరిశీలకుడిగా వీరా రామకృష్ణారెడ్డి.. ఆరో క్లస్టర్ ఇన్‌చార్జ్‌గా మహమ్మద్ వసీం, పరిశీలకుడిగా పి.రాజశేఖర్ యాదవ్‌లను నియమించారు. వీరితో పాటు మొత్తం 85 సచివాయాలకు గాను రెండు, మూడు సచివాలయాలకు ఒక ఇన్‌చార్జ్ చొప్పున పక్క సచివాలయం పరిధిలో ఉన్న 42 మంది నాయకులను నియమించారు. సచివాలయ పరిధిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, అనుబంధ విభాగాల కమిటీల నియామకాల కోసం ఈ క్లస్టర్లను నియమించినట్లు అనంత వెంకటరామిరెడ్డి, నరేష్‌రెడ్డి పేర్కొన్నారు.



# నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం









**గుత్తి జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్)**

అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో శుక్రవారం యువ గళం రథసారధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం వారి తనయుడు గుత్తి మరియు పామిడి ఇంచార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్ హాజరయ్యారు. ముందుగా గుత్తి పట్టణం ఆర్ అండ్ బి బంగ్లా నుంచి ఎన్టీఆర్ సర్కిల్ కు బైక్ ర్యాలీగా వెళ్లి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి అనంతరం అనంతపురం రోడ్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీగా వెళ్లి తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు కేక్ కటింగ్ చేసి, ఒకరినొకరు తినిపించుకొని హ్యాపీ బర్డే నారా లోకేష్ అంటూ సంబరాలు జరిపారు. అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ.. నేడు జన్మదిన వేడుకలు జరుపుకుంటున్నటువంటి నారా లోకేష్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే తనయుడు మాట్లాడుతూ యువ గళం రథసారథి నారా లోకేష్ ముందుగా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఈశ్వర్ మాట్లాడుతూ నారా లోకేష్ విద్యాశాఖ మంత్రి అయిన తర్వాత విద్యలో అనేక మార్పులు తీసుకురావడం జరిగినది గవర్నమెంట్ స్కూల్ నందు మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యాన్ని ప్రవేశపెట్టారు.మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఐటీ శాఖ మంత్రి అయిన తర్వాత మన రాష్ట్రానికి విదేశాల నుంచి అనేక కంపెనీలను తీసుకురావడం మన రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న నాయకుడు యువ కెరటం నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలు నేను పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు,పట్టణ కన్వీనర్ ఎం కె చౌదరి,మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, ఆసుపత్రి కమిటీ సభ్యులు చికెన్ సీనా, మండల అధ్యక్షుడు లక్ష్మి రంగయ్య పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తల మారుతి ప్రసాద్ మండల ప్రధాన కార్యదర్శి సాంబశివ యాదవ్ చిన్ రెడ్డి రంగస్వామి రెడ్డి రమేష్ బాబు, ఆర్ఎస్ రాజ,లాయర్ సోము, , సర్పంచ్ భరత్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చౌదరి మాజీ సర్పంచ్ వెంకటరాముడు మాజీ సర్పంచ్ నరసింహులు డీలర్ రంగస్వామి డీలర్ మద్దిలేటి డీలర్ సురేంద్ర చౌదరి వీరాంజనేయులు సర్పంచ్ చితంబర్ శ్రీరాములు శ్రీనివాసులు మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి శివ శ్రీపురం సర్పంచ్ రామలింగమయ్య రఘు మరియు గుత్తి పట్టణం మరియు మండల ఎన్డీఏ కూటమి నాయకులు ,కార్యకర్తలు, అనుబంధ కమిటీ సభ్యులు,పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# రీసర్వేలో గ్రౌండ్ ట్రూథింగ్ నోటీసులు ముందస్తుగా ఇవ్వాలి

**- : ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్**

**- : గుత్తి తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఇంచార్జి జిల్లా కలెక్టర్..**





**అనంతపురం, జనవరి 23 : (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి రీసర్వేలో గ్రౌండ్ ట్రూ థింగ్ నోటీసులు ముందస్తుగా ఇవ్వాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం గుత్తి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఇంచార్జి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో క్ జి ఐ ఎస్ సాఫ్ట్వేర్ నందు ఎల్పిఎం లు ఏ విధంగా చేస్తున్నారు అనేది ఇంచార్జి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వేకి సంబంధించి ప్రతి రైతుకు ముందస్తు సమాచారంగా గ్రౌండ్ ట్రూ థింగ్ నోటీసులను 3, 4 రోజుల ముందు ఇవ్వాలన్నారు. వెట్రైజేషన్, వ్యాలిడేషన్ ను సజావుగా చేపట్టాలన్నారు అలాగే ఊబిచర్ల గ్రామంలో జరుగుతున్న భూ సర్వే. పనులను రైతుల సమక్షంలో పారదర్శకంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు విధులలో నిర్లక్ష్యం వహించే సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, సర్వే ఏడి రూప్లనాయక్, తహసీల్దార్ పుణ్యవతి, మండల సర్వేయర్, ఆర్ఐ హనుమాన్ ప్రసాద్ వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# మిలటరీ కాలని కబ్జా పై టిడిపి - వైఎస్సార్ పార్టీల మౌనం ఎందుకు?

**కోనేరు నాగేంద్ర ప్రసాద్.**



**ఎమ్మిగనూరు, జనవరి, 23,(రిపబ్లిక్ న్యూస్)**

పట్టణం లోని మిలటరీ కాలని లో తమ ఆరు సెంట్ల స్థలం కబ్జా అయ్యిందని ఇందుకు అప్నా బజార్ శేఖర్, బజారి కారణం అని కునిగిరి నారాయణ దంపతులు సోషల్ మీడియాలో ఏడుస్తూ చెప్పారు. తెలుగుదేశం, వైఎస్సార్ నాయకుల పేర్లు కబ్జాకారకులుగా బహిరంగంగా చర్చించుకుంటున్నా రెండు పార్టీల ముగ్గురు నాయకులు ఎమ్మెల్యే నాగేశ్వర రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేశవరెడ్డి, మాజీ ఎంపీ బుట్టా రేణుక స్పందించకుండా మౌనంగా ఉండటం బాధ్యతారాహిత్యమే కాదు...కబ్జాల్లో వారి అనుచరులు కలసి పనిచేస్తున్నది స్పష్టంగా అర్థమౌతోంది. సబ్ రిజిస్ట్రార్, తహసిల్దార్, మున్సిపల్ కార్యాలయాల్లో వారి అనుచర "కబ్జా మాఫియాను" పెట్టుకొని ఎవరెవరి ఆస్తుల్లో ఏ లోపాలు ఉన్నాయో గ్రహించి వాటి ఆక్రమణకు సిద్ధపడుతున్నారు. ఇందుకు సహకరించే అధికారులనే ఉంచుకొంటున్నారు/తెచ్చుకుంటున్నారు. ఆక్రమణపై పోలీసులను ఆశ్రయించినా అక్కడ కూడ బాధితుడికి జరిగేది ఏమి ఉండదు. కబ్జాకు ధనవంతుడు, పెదవాడన్న తేడాలేదు. కబ్జాల్లో రెండు పార్టీల తేడా లేదు. ప్రస్తుత పాలనలో ఎమ్మిగనూరు లో ఒక పెద్ద "కబ్జా మాఫియా" తయారైందని ప్రజలు వాళ్ళ ఆస్థుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని నేను చాలా కాలంక్రితమే తెలిపాను. ఎమ్మిగనూరులో ఒక అరాచకవ్యవస్థ బలంగా పనిచేస్తూవుంది. దీన్ని అదుపు చేయడం సామాన్యప్రజలతో అయ్యేపనికాదు. ఇంకో మూడేళ్లు భరించాల్సిందే. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల్పించుకొని అదుపు చేస్తే మంచిదే... లేకుంటే 2029 లో చంద్రబాబు పై ప్రేమ ఉన్నా ప్రజలు వాళ్ళ మార్గం వాళ్ళు చూసుకుంటారు. ఇప్పటికైనా స్థానికంగా ఇరు పార్టీల నాయకులు కబ్జా అనుచరగణాన్ని దూరం పెట్టకపోతే ప్రజల ఆగ్రహాన్ని అనుభవించాల్సి ఉంటుంది. ప్రజలు కూడా తమకు జరిగిన అన్యాన్ని బహిర్గతం చేయండి.భయపడవద్దు.

# మహానందిలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు







**మహానంది, జనవరి 23,( రిపబ్లిక్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు మహానందిలో ఘనంగా నిర్వహించారు. మహానందిలోని వాఎ= కళ్యాణ మండపంలో శుక్రవారం రాత్రి మహానంది నాయకులు కేకు కట్ చేసి వేడుకలు చేపట్టారు. మహానంది టీడీపీ మహిళా నాయకురాలు మూలస్థానం ఉమాదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ద్వారా యువతకు మంచి విద్యతో పాటు ఉన్నత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రం తో పాటు దేశ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన యువ నేతల్లో నారా లోకేష్ ఒకరు అని కొనియాడారు. కార్యక్రమంలో మహానంది టిడిపి నాయకులు మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున రావు, అనిమేల శివయ్య(శివన్న), మహిళా విభాగం నాయకులు దగ్గుబాటి పద్మజ, బీకే సరోజమ్మ, పటాల శ్రీనివాసులు, ఆదిలక్ష్మి, టీడీపీ సోషల్ మీడియా కన్వీనర్ కుంచపు రమణ, పాములేటి, శివ, తేజ, మధు తారక్, వెంకట సాయి, రోహిత్, విష్ణు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్వి కర్నూల్‌లో పరీక్షా పే చర్చా2026 క్విజ్ నిర్వహణ.

**ఎమ్మిగనూరు, జనవరి, 23,(రిపబ్లిక్ న్యూస్)**

జహవర్ నవోదయ విద్యాలయ బనవాసిలో శుక్రవారం రోజున పరీక్షా పే చర్చా - 2026 కార్యక్రమాలలో భాగంగా "పరాక్రమ దివస్" నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కర్నూలు జిల్లా స్థాయిలో క్విజ్ పోటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . విద్యార్థులలో పోటీ స్ఫూర్తి, జ్ఞానప్రాప్తి, ఆలోచనా శక్తి మరియు దేశభక్తిని పెంపొందించే లక్ష్యంతో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలలోనూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి పద్మావతిగారు తెలిపారు.ఈ పోటీలలో చిన్మయ విద్యాలయ ఆదోని, గవర్నమెంట్ హై స్కూల్, మాచాని సోమప్ప ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, గుడ్ బేస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్ వీవర్స్ కాలనీ, ఎస్ ఎన్ ఎస్ జెడ్పీహెచ్ఎస్, మాచాని సోమప్ప




హైస్కూల్ ఎమ్మిగనూరు, ఏపీ ఆర్ ఎస్ గర్ల్స్ బనవాసి మరియు జవహర్ నవోదయ విద్యాలయ బనవాసి ఈ విధంగా సిబిఎస్ఈ, పి.యం.శ్రీ , మరియు రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలో 9 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న 100 కు పైగా విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలలో పాల్గొన్న



విద్యార్థులందరికీ ఆపరేషన్ సింధూర్ మరియు స్వదేశీ ఫర్ సెల్ఫ్ రిలైన్స్ ఇండియా అనే పుస్తకాలను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జవహర్ నవోదయ విద్యాలయ కర్నూలు మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నంద్యాల ఎంపీ ఆదేశాల మేరకు పెద్దపాడు గ్రామంలో ఘనంగా మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



**కల్లూరు ప్రతినిధి, జనవరి 23, (రిపబ్లిక్ న్యూస్)**

శుక్రవారం రోజున పాణ్యం నియోజకవర్గంలోని కల్లూరు అర్బన్ 36 వ వార్డు లోని పెద్దపాడు గ్రామంలో నంద్యాల పార్లమెంటు సభ్యులు డాక్టర్ బైరెడ్డి శబరి అక్క ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా నారా లోకేష్ యువసేన అధ్యక్షులు కురువ కళ్ళే శివ నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు కార్యక్రమం జరిగినది. పుట్టినరోజు కేకు కటింగ్ చేసుకుని యువకులు ఒకరికొకరు తినిపించుకొని మంత్రి నారా లోకేష్ నిండు నూరేళ్లు జీవించాలని అభివృద్ధిలోరాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలని యువకులు కోరుకోవడం జరిగింది

# సుభాష్ చంద్రబోస్ ఆశయాలను యువత ముందుకు తీసుక వెళ్లాలి

**- రాయలసీమ శకుంతల**



**కర్నూల్ ప్రతినిధి, జనవరి 23, (రిపబ్లిక్ న్యూస్)**

యువత ప్రతి ఒక్కరూ సేవా త్యాగం సమర్పయామి అనే సిద్ధాంతాన్నిఆలవరుచుకొని నేటి సమాజంలో వారి సేవలు అందించి దేశం గర్వించేలా పాటుపడాలని రాయలసీమ మహిళ సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, ,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి,జుః ఎస్సీ ఎస్టీ మౌంటరింగ్ కమిటీ మెంబర్,రాయలసీమ శకుంతల యువతకు పిలుపునిచ్చారు ఈ మేరకు శనివారం కర్నూలు అర్బన్ పరిధిలోని అశోక్ నగర్ లో గలపట్టణ నిరాశ్రయుల వసతి గృహం లో నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకన జరిపారు. ఈ సందర్భంగా నేతాజి చిత్రపటానికి పూలమాలలు వేసిశారు . అనంతరం రాయలసీమ శకుంతల మాట్లాడుతూ సిద్ధాంతం కోసం ఒకరు తమ ప్రాణాలను కోల్పోవచ్చు. అయితే, ఆ సిద్ధాంతం, వారి మరణం తర్వాత వేలాది మందిలో స్ఫూర్తిని నింపుతుంది అన్నారునిరుపమానమైన నేతాజీ శౌర్యం, సంకల్పం, త్యాగనిరతి ఆదర్శనీయం. బ్రిటీష్ కబంధ హస్తాల నుంచి మాతృభూమిని విముక్తం చేసే దిశగా భారత స్వరాజ్య సంగ్రామంలో నేతాజీ పోషించిన పాత్రకు యావత్ భారత జాతి వారికి రుణపడిఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో వసతి గృహం లోని మహిళలు ఉన్నారు

# నారా లోకేష్ పుట్టినరోజు పురస్కరించుకొని 30లక్షల వ్యయంతో విలేజ్ హెల్త్ క్లినిక్ శంకుస్థాపన,





**ఓబులవారిపల్లి జనవరి 23 రిపబ్లిక్ న్యూస్.**

చిట్వేలి మండలంలోని సి.కందులవారిపల్లి గ్రామపంచాయతీ నందు ఐ.టీ మరియు విద్యాశాఖ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 43వ జన్మదిన శుభ సందర్భంగా గ్రామం నందు గ్రామపంచాయతీ కార్యాలయానికి 30 లక్షల నిధులతో మరియు విలేజ్ హెల్త్ క్లినిక్ కార్యాలయానికి 30 లక్షల నిధులతో భవన నిర్మాణం కొరకు శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు శంకుస్థాపన భూమి పూజ చేయడం జరిగినది,ఏ.పీ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల శాఖ కార్పొరేషన్ చైర్మన్ కేకే చౌదరి ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ మాచినేని విశ్వేశ్వర నాయుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృత విభాగ అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ అదేవిధంగా చిట్వేలి మండలంలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొనడం జరిగినది. చ రైల్వే కోడూరులో పంతగాని ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు :-- రైల్వే కోడూరు నడిబొడ్డున ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా రాష్ట్ర సాంస్కృతిక మండలి విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహ ప్రసాద్ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు మరియు రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల శాఖ చైర్మన్ కేకే చౌదరి ప్రముఖ పారిశ్రామికవేత్త నాచినేని విశ్వేశ్వర నాయుడు పాల్గొన్నారు నారా లోకేష్ జన్మదిన అన్ని పురస్కరించుకొని పంతగాని పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు లోకేష్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు పలువురు సర్పంచులు ఎంపీటీసీలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు


# ప్రభుత్వ కాలేజీలలో ఉత్తమమైన విద్య కొరకై

# మేడిపల్లి కాలేజీ ని ఎంచుకోండి

**జగిత్యాల జిల్లా జనవరి 23 ( రిపబ్లిక్ న్యూస్)**
ప్రభుత్వ జూనియర్ కళాశాల మేడిపల్లిలో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపక తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందిప్రభుత్వం ఎన్నో లక్షలు వెచ్చించి ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధికై పాటు పడుతుంది కానీ తల్లిదండ్రులు ప్రైవేట్ కళాశాలలో చదిపించి అనవసరంగా అధికారులు ఖర్చు చేసి కల్పించడం ఎందుకని సదిపించడం ఎందుకని మన మండలంలో మేడిపల్లిలో కళాశాల ఉండగా ప్రైవేట్ కళాశాలలపై వైపు ఎందుకు ముగ్గు చూపుతున్నారని ఇప్పటికైనా రాబోయే రోజుల్లో మన మండలానికి సంబంధించిన పదో తరగతి విద్యార్థులు పాసైన తర్వాత వారిని మన కళాశాల లో చదివించాలని వారికి స్కాలర్షిప్లు కూడా వస్తాయని మునుముందు ఇంజనీరింగ్ పోతే వారికి



ప్రభుత్వ ఫీజు మాఫీ ఉంటాయని అందుకే విద్యార్థులు తప్పనిసరి ప్రభుత్వ కళాశాలలో కాలేజీని ఎంచుకోవాలని కోరుతున్నాం కళాశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు, డిజిటల్ బోర్డులు ఏర్పాటు మంచి ఉద్దేశంతో ప్రభుత్వ కళాశాల పిల్లలు కూడా ఐఐటి నీట్ వంటి జాతీయస్థాయి పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించే విధంగా ప్రణాళిక సిద్ధం చేయడం జరిగింది వీటన్నింటి గురించి తల్లిదండ్రులకు తెలియజేయడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వ




జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పెంచడం విద్యార్థుల మానసిక వికాసానికి తోడ్పడడం అత్యుత్తమ ఫలితాలు సాధించడం దీని యొక్క ఉద్దేశం ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వై రమేష్ బాబు అధ్యాపకులు గుర్రాల సాయి కృష్ణ, రాంబాబు, అనీష్, రాజు, ప్రసాద్,అరుణ్, మల్లీశ్వరి, నాగేశ్వరి,లక్ష్మణ్ విద్యార్థులు పాల్గొన్నారు

## కొత్తపేట ఇటిక్యాల నైట్ హాల్ట్ బస్సులు మేడారం జాతర తర్వాతనే

### జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**-హైదరాబాద్ బస్సు ఎప్పుడు నడుపుతారు అని రాయకల్ పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను**




**జగిత్యాల జిల్లా జనవరి 23( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేటకు ఇటిక్యాలకు నైట్ హాల్ట్ బస్సులను నడిపించాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జగిత్యాల డిఎం కల్పనా మేడం కు ఫోన్ చేసి ఆదేశించారు ఈ విషయంలో జాప్యం చేయవద్దని అవసరమైతే మున్సిపల్ ఎన్నికలు సమ్మక్క సారలమ్మ మేడారం జాతర తర్వాత కొత్త బస్సులు కావాలంటే నేను మంత్రి గారితో మాట్లాడి జగిత్యాల డిపోకు బస్సులు ఇప్పిస్తానని డిఎంకు తెలిపారు ఈ విషయంలో జగిత్యాల డిఎం కల్పన మాట్లాడుతూ తప్పనిసరి ఇటిక్యాల కొత్తపేట బస్సులను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చింది ఇదే విషయంలో విద్యార్థుల చదువుకొరకై రింగు బస్సు ఉండే ఇంతకు ముందు అట్టి బస్సును పునరుద్ధరించాలని ఆదేశించారుఈ బస్సుల విషయమై జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను స్థానిక నాయకులు సామల్ల వేణు కొత్తపేట మీనుగు అంజయ్య ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు వెంటనే జగిత్యాల డిఎం తో మాట్లాడి కావాలంటే మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ తో కూడ



మాట్లాడానాని దానికి మేనేజర్ తప్పనిసరిగా నడిపిస్తామని అన్నారు ఇది ఇలా ఉండగా కొన్ని ఏళ్ల నుండి హైదరాబాద్ రాయికల్ బస్ కావాలని పట్టణవాసులు ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పట్టించుకోవడంలేదని ఎందుకు ఈ వివక్ష రాయికల్ పై అని పట్టణవాసులు ప్రశ్నిస్తున్నారు

## జగిత్యాల ఆర్వోలకు వీఆర్వోలకు ఎలక్షన్ ట్రైనింగ్ కార్యక్రమాలలో..

### జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.

**జగిత్యాల జిల్లా జనవరి 23( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా ఐ డి ఓ సి మీటింగ్ హాల్ లో నిర్వహించిన మున్సిపల్ ఆర్వోలు, ఏఆర్ఓలకు నిర్వహించిన ఎలక్షన్ ట్రైనింగ్ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు ఇందులో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ ఆర్వో, ఏఆర్వో లకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కీలకమైన సూచనలు, మార్గదర్శకాలు తెలిపారుఎన్నికల ప్రక్రియను పూర్తిస్థాయిలో ఎన్నికల నిబంధనలు అనుసరించి నిర్వహించాలనే బాధ్యత ఆర్వో, ఏఆర్వో పైన ఉందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పేర్కొన్నారు.
మున్సిపల్ ఎన్నికల విధులు చాలా కీలకమైనదని, ప్రతీ అంశం పైన క్షుణ్ణం గా అవగాహన కల్పించుకొని విధులను నిర్వర్తించాలన్నారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి సేకరించడం, పూర్తి సామాగ్రి ఉందో




లేదో ఎలా సరిచూసుకోవడం, ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్స్ చెక్ చేసుకోవడం, బ్యాలెట్ బాక్స్ ఎలా సీల్ చేయాలి, ఛాలెంజ్ ఓటు, టెండర్ ఓటు, బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పి ఓ డైరీ నింపడం, అన్ని ఫార్మ్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బ్యాక్ సీలింగ్, ఓట్స్ కౌంటింగ్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహణ, చైర్మన్, వైస్ చైర్మన్ నియామక పత్రాలు ఇవ్వడం తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.
ఆర్వో, ఏఆర్వో ల కార్యాచరణ, విధులు, బాధ్యత లు తీసుకోవలిసిన జాగ్రత్త లను పవర్ పాయింట్



ప్రెసెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్స్ వివరించారు.
మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అధికారులు సమన్వయం చేసుకొని అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్,కోరుట్ల మెట్పల్లి ఆర్డీవోలు జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్లు, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మాస్టర్ ట్రైనర్స్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

**అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు**

**అనంతపురం ప్రతినిధి, జనవరి 23, (రిపబ్లిక్ న్యూస్):**
తాత ఎన్టీఆర్ కు తగ్గ మనవడు, తండ్రి ముఖ్యమంత్రి చంద్రబాబుకు తగ్గ తనయుడు అనేలా మంత్రి నారా లోకేష్ రాణిస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకల్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో నిర్వహించారు. అర్బన్ నూతన టిడిపి కార్యాలయంలో నిర్వహించిన వేడుకలలో పెద్ద ఎత్తున పాల్గొన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. టిడిపి సీనియర్ నాయకులతో కలిసి భారీ కేక్ కట్ చేయించి వేడుకలను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు.మంత్రి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వాసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బళ్లారి బైపాస్, రైల్వే స్టేషన్, గుత్తి రోడ్ లోని అన్న క్యాంటీన్లలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి సొంత ఖర్చులతో మూడు పూటలా ఉచిత భోజనం ఏర్పాటు చేయించారు. అన్నా క్యాంటీన్లలో భోజనాలను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు వడ్డించారు. మాంసాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, చంద్రదండు ప్రకాష్ నాడా ఆధ్వర్యంలో రాంనగర్ లోనే 80 ఫీట్ రోడ్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు లు పాల్గొన్నారు. ప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి జిల్లా అధ్యక్షులు నాగరాజులు ప్రారంభించారు. తపోవనంలో ఉన్న



గాయత్రీ మాత ఆలయంలో నారా లోకేష్ నిండు ఆయురారోగ్యాలతో ఉండాలని హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు.

**రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నారా లోకేష్ గారి యువగళం పాదయాత్ర రాష్ట్ర దశాదిశను మార్చిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలు మంత్రి నారా లోకేష్ పరితపిస్తున్నారన్నారు. దావోస్ లో ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పర్యటన సాగిస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయన్నారు. లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చేలా నారా లోకేష్ పనిచేస్తున్నారన్నారు. దేశం మొత్తం ఇప్పుడు మంత్రి నారా లోకేష్ వైపు చూస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, టిడిపి సీనియర్ నాయకులు సరిపూటి సూర్యనారాయణ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి







ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి పలు కార్పోరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య అంగన్వాడి కేంద్రంలో వసంత పంచమి వేడుకలు

**జగిత్యాల జిల్లా జనవరి 23( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అయోధ్య లో అంగన్వాడి రెండవ సెంటర్లో చిన్నారులకు వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం అయోధ్య రామాలయంలో నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో సర్పంచ్ సిరిపురం లక్ష్మి గంగాధర్ ఉపసర్పంచ్ తాలూకా రాజేశం అంగన్వాడి టీచర్ ఎడమల మధుర మరియు పిల్లల తల్లులు కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నిర్వహించడం జరిగింది



## వసంత పంచమి ఉత్సవాల్లో రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో వైభవంగా సరస్వతీదేవి అర్చన





**జగిత్యాల జిల్లా జనవరి 23( రిపబ్లిక్ న్యూస్)**వసంత పంచమి ఉత్సవాల్లో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురులో నెలకొల్పిన శ్రీ సరస్వతీ దేవి మండపం వద్ద దేవికి పూజలు నిర్వహించారువివిధ రకాల పువ్వులచే సరస్వతీ దేవి అర్చన పూజలు చేశారు అన్నారుఈ సందర్భంగా చిన్నారులచే సరస్వతీ దేవికి ప్రత్యేక ప్రార్థనలు చేయించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గట్టు రమేష్ నర్సయ్య ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ లక్కాడి రాజరెడ్డి, పి.శ్రీనివాస్, వి.గంగరాజం, రవీందర్, పి. రాజశేఖర్ పి.రమేష్,యండి రాజమహ్మద్, ఎ.పద్మ జి.తరంగిణి,ఎ.రజిత, యస్.శోభ విద్యార్థులు పాల్గొన్నారు

## చెర్ల కొండాపూర్ పల్లెను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయండి

**-ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేసిన పల్లె గ్రామస్తులు**

**రాయికల్ పట్టణం జనవరి 23( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని పార్టీ కార్యాలయంలో కలిసిన జగిత్యాల జిల్లా రాయికల్ మండల చెర్ల కొండాపూర్ గ్రామ అనుబంధ పల్లె గ్రామ ప్రజలు చర్ల కొండాపూర్ గ్రామానికి అనుబంధంగా ఉన్న పల్లెను గ్రామ పంచాయతీ కి 1 కి మీ పైగా దూరం




ఉన్నందున 500 మంది జనాభా ఉన్న పల్లె పెన్షన్ దారులు,రేషన్ , తదితర విషయాలకు చర్ల కొండాపూర్ వెళ్ళడానికి ఇబ్బంది పడుతున్నామని పల్లె ను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారుఈ కార్యక్రమంలో నారాయణ. పల్లికొండ శివ. నరసయ్య. రాజేష్. రమేష్. రాజు. రాజయ్య. లింగమూర్తి. చిన్న రాజ్యం. మహిళా సంఘం అధ్యక్షులు నాగలక్ష్మి. రాజేశ్వరి. లావణ్య. మమత. సువర్ణ. రూప. సుజాత. లలిత. మాజీ సర్పంచి ఆర్మూర్ లక్ష్మీ నారాయణ.గ్రామ నాయకులు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## అందోల్లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ల జాడ ఎక్కడ.

**-అందోల్ టిఆర్ఎస్ మాజీ ఇంచార్జ్ బండల అడవయ్య ఆవేదన.**

**అందోల్ జనవరి 23 ( రిపబ్లిక్ న్యూస్)**
అందోల్ జోగిపేట మున్సిపాలిటీ కాకముందే అంటే గ్రామపంచాయతీ 2001 సంవత్సరంలో అందోల్ గ్రామానికి చెందిన బండల అడివయ్యా టిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు అందోల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ పుట్టిందంటే బండల అడివయ్యా వెంట ఉండి వెన్నుపోటు పొడిచారు. అందోల్ బిఆర్ఎస్ జెండా ఈరోజు ఉందంటే ఆయన పుణ్యమే నని దిమా వ్యక్తం చేశాడు.అప్పటి నాయకుడు మాజీ ఎమ్మెల్యే బాబు మోహన్ ఉన్నప్పుడు బిఆర్ఎస్ జెండా అంటే బండల అడివయ్యా అని గుర్తు చేసేవాడు. 2025 సంవత్సరం కు వచ్చేసరికి పార్టీ పగ్గాలు పట్టుకొని నడిపించిన నాయకుడికి వెనుకున్న నాయకులు వెన్నుపోటు పొడిచి ఈరోజు అధికారంలో మేమున్నామంటూ సంకలు గుద్దుకుంటూ విరవిగుతున్నారు. 2001లో వీరందరూ ఎక్కడ పోయారని ఆయన ప్రశ్నించాడు. కాంగ్రెస్ నుంచి జగన్మోహన్ రెడ్డి సర్పంచ్ బరిలో ఉండి తనకు టిఆర్ఎస్ పార్టీ బలము ఉందని చెప్పుకొని తాను బరిలో బిఆర్ఎస్ నుంచి జగన్మోహన్ రెడ్డికి ఢీకొట్టడంలో ముందు స్థానంలోఉన్నాడు. అదే సమయంలో రాచకొండ ప్రదీప్ గౌడ్ టిడిపి నుండి సర్పంచి బరిలో



ఉన్నాడు. అంటే రెండు పార్టీలకు నువ్వా నేనాని పోటీ తత్వంలో ఉన్న బిఆర్ఎస్ అభ్యర్థి బండల అడివయ్యా ఈరోజు పార్టీ గుర్తు లేకుండా వెనుకుండి వెన్నుపోటు పొడిచే నాయకులకు నమ్ముతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి అంతేకాకుండా జిల్లా స్థాయిలో వివిధ కార్యక్రమాలలో ధర్నాలు రాస్తారోకలు చేసి జైలు కూడా వెళ్లి వచ్చానని ఆయన అన్నారు.స్థానిక నాయకులు లక్ష్మయ్య, మండల సత్తయ్య వీరందరూ ఒకే పార్టీలో ఉండి పనిచేసిన వారని ఆయన అన్నారు.

## నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించిన రూపానంద్ రెడ్డి.







**ఓబులవారిపల్లి జనవరి 23 రిపబ్లిక్ న్యూస్**
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని రైల్వేకోడూరు లో గొప్ప రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమం కుడా చైర్మన్, రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి మరియు ఆయన తనయుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించడం జరిగినది, ఈ రక్తదాన శిబిరంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొని రక్తదానం చేయడం జరిగినది రక్తదాన దాతలకు రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో సర్టిఫికెట్ ప్రశంస పత్రం అందజేయడం జరిగినది అనంతరం బాబు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు నియోజకవర్గంలో పలుచోట్ల అభిమానులు కార్యకర్తలు నాయకులు నారా లోకేష్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు ఓబులవారిపల్లి లో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఓబిలి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బాబు పుట్టినరోజు కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి ఉమ్మలరాజు సుబ్బరాజు తెలుగుదేశం నాయకులు సర్పంచులు కార్యకర్తలు పాల్గొని బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

# జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా
# బొజ్జ శివ నియామకం

**- ప్రజా రిపబ్లిక్ పాత్రికేయులుగా శివ జిల్లాలో సుపరిచితం**

**-అభినందనలు తెలిపిన పలువురు పాత్రికేయులు.**



**నంద్యాల జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్)** :జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రిక పాత్రికేయుడు బొజ్జ శివను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు శుక్రవారం వెలువడ్డాయి. ప్రజా సమస్యలపై నిరంతరం గళం వినిపిస్తూ, 'ప్రజా రిపబ్లిక్' పత్రిక ద్వారా జర్నలిజంలో తనదైన ముద్ర వేశారు. , వృత్తి పట్ల ఉన్న అంకితభావాన్ని గుర్తించిన ప్రభుత్వం ఈ బాధ్యతను అప్పగించింది. కమిటీ సభ్యునిగా జిల్లాలోని జర్నలిస్టుల సంక్షేమం, అక్రిడిటేషన్ కార్డుల మంజూరు వంటి అంశాల్లో శివ కీలక పాత్ర పోషించనున్నారు.జిల్లా కమిటీ సభ్యునిగా నియమితులైన శివ కు పలువురు పాత్రికేయ మిత్రులు, వివిధ సంఘాల నాయకులు , ప్రముఖులు అభినందనలు తెలిపారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేస్తారని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, పాత్రికేయులకు మధ్య వారధిగా ఉంటూ జర్నలిస్టుల హక్కుల కోసం పాటుపడతానని ఈ సందర్భంగా శివ పేర్కొన్నారు.

# 'చీ'త్త శుద్ధి ఏది?

**ఇల్ల మధ్య పేరుకుపోతున్న చెత్తాచెదారం**

**అలంకారప్రాయంగా చెత్త సంపద తయారీ కేంద్రాలు**

**రూ లక్షల్లో ప్రజాధనం వృధా?**

**ఫోటో ఫోజులకే పరిమితమవుతున్న స్వచ్ఛ దివస్**

**చోద్యం చూస్తున్న అధికారులు**




ఇల్ల మధ్య పేరుకు పోయిన చెత్త

**బండి ఆత్మకూరు, జనవరి 23,( రిపబ్లిక్ న్యూస్):-** చిత్తశుద్ధి ఉంటే చెత్త నుంచి సంపద సృష్టించి.. వచ్చిన సంపదతో అదే గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చు. కానీ బండి ఆత్మకూరు మండలంలో పాలకుల పర్యవేక్షణ లోపం, అధికారుల నిర్లక్ష్య ధోరణి వెలసి గ్రామాల్లో ఎక్కడ చూసినా చెత్తాచెదారం పేరుకుపోయి ' చీ కొట్టే విధంగా గ్రామాలు అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. చెత్త తరలింపు పై అధికారులు మీన మేషాలు లెక్కిస్తూ కనీసం పారిశుద్ధ్య కార్మికులు ఇంటింటికి తిరిగి సేకరించిన చెత్తను కూడా డంపింగ్ యార్డులకు తరలించేందుకు చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. దీంతో పలు గ్రామాల్లోని వీధులు, గ్రామ శివారులో చెత్త మేటలు అలుముకున్నాయి. అయితే కొంతమంది పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికులు ఇంటింటికి తిరిగి చెత్త సేకరిస్తున్నట్లు ఫోటోలు తీయించుకొని ఉన్నతాధికారులకు పంపి మమ అనిపిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే అందుకు పూర్తిగా భిన్నంగా ఎక్కడ పడితే అక్కడ చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. ఈ క్రమంలో చెత్త తరలింపు పై అధికారులకు చిత్తశుద్ధి ఏది? అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా ఆరోగ్యకరమైన పరిశుభ్రమైన గ్రామాలే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు వెచ్చించి అందుకోసం రూ లక్షల్లో నిధులు ఖర్చు చేస్తున్న క్షేత్రస్థాయిలో ఆచరణ సాధ్యం కావడం లేదు. ఇందులో భాగంగానే గతంలో మండలంలోని అన్ని గ్రామాల్లోనూ లక్షల్లో నిధులు వెచ్చించి చెత్త నిర్వహణ సంపద తయారీ కేంద్రాలు నిర్మించారు.అవి ప్రస్తుతం అలంకారప్రాయంగా మారాయి. ఎందుకంటే చెత్త నుంచి సంపద సృష్టి అటుంచితే చాలా గ్రామాల్లో చెత్తను డంపింగ్ యార్డులకు తరలించకుండ రోడ్ల మీద వేసి నిప్పు పెడుతున్నారు.దీంతో తీవ్రమైన పొగతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. వర్మీ కంపోస్ట్ తయారీ కోసం నిర్మించిన చెత్త సంపద తయారీ కేంద్రాలు నిరుపయోగంగా ఉండటమే కాకుండా పలు గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. వాటి నిర్మాణం కోసం వెచ్చించిన రూ లక్షల రూపాయలు ప్రజా ధనం వృధా అవుతుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంటింటికి తిరిగి చెత్త సేకరించే పారిశుధ్య కార్మికులకు సకాలంలో వేతనాలు అందించకపోవడం, చెత్త తరలించేందుకు సరైన సదుపాయం లేకపోవడంతో గ్రామాల్లో ఎక్కడ చెత్త అక్కడమేట వేసుకుపోతుంది. ప్రస్తుత పాలకవర్గాలు చెత్త సంపాద కేంద్రాలను వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటే గ్రామాలు పరిశుభ్రంగా ఉండటంతో పాటు గ్రామ పంచాయతీలకు ఆదాయం కూడా సమకూరుతుంది. దీంతో పాటు గ్రామాల్లో మరో ప్రధానమైన సమస్య డ్రైనేజీ. అనేక ప్రాంతాల్లో డ్రైనేజీ లేక మురుగు రహదారులపై పారుతుంది. మురుగు నీరు , ఇళ్ల మధ్య పేరుకుపోయిన చెత్త చెదారంతో గ్రామాల్లో దోమల బెడద తీవ్రంగా ఉంది.గతంలో దోమల నివారణ కోసం డిడిటి పౌడర్ పిచికారి చేయడం జరుగుతూ ఉండేది.కానీ ప్రస్తుతం చాలా గ్రామాల్లో రూ వేల రూపాయలు ఖర్చు చేసి ఫాగింగ్ యంత్రాలు కొనుగోలు చేసి అవి మూలాన పడేశారు.మండలంలోని ఏదో ఒక గ్రామంలో తప్ప మిగిలిన గ్రామాల్లో ఫాగింగ్ కూడా చేయడం లేదు.దీంతో ప్రజలు దోమల బెడదతో అల్లాడిపోతున్నారు.ఇదీ కాక మురుగు నీటి కాలువలు శుభ్రం చేయకపోవడం దోమల తీవ్రతకు మరో కారణంగా కనిపిస్తోంది. వెరసి ప్రజల రోగాల బారిన పడే అవకాశం ఉంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన గ్రామాల



గ్రామ శివారులో చెత్త కుప్పకి నిప్పు పెట్టిన దృశ్యం

అభివృదే లక్ష్యంగా స్వచ్ఛ దివాస్ స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఆ గ్రామంలో జరిగే పారిశుద్య పనులు పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో పాటు ప్రతి నెలలో మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టి అధికారులతో సహా పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొనాలి. అయినప్పటికీ కొందరు అధికారులు కేవలం ఫోటోలకు ఫోజులిచ్చి వెనుతిరిగి తప్ప గ్రామాల్లో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయి కనిపించడం స్వచ్ఛ దివస్ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రఆచరణ సాధ్యం కానీ విధంగా తయారయిందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ఏవిధంగా అమలు చేస్తారో వేచి చూడాలి.

# కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్‌లో 'ఎ' గ్రేడ్ సాధించాలి.

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

**నంద్యాల, జనవరి 23,( రిపబ్లిక్ న్యూస్):-** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలకు సంబంధించి నిర్దేశించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ లో ప్రస్తుతం 'బి', 'సి' గ్రేడ్లలో ఉన్న ప్రభుత్వ శాఖలు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకుని, లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి 'ఎ' గ్రేడ్ సాధించాల్సిందిగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో శాఖల వారీగా నిర్దేశించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ప్రగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని శాఖలకు కలిపి కేటాయించిన 312 పారామీటర్లలో ప్రస్తుత గణాంకాల ప్రకారం జిల్లాలో 30 శాఖలు 'బి' గ్రేడ్‌లో, 45 శాఖలు 'సి' గ్రేడ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ శాఖలు సమిష్టిగా కృషి చేసి తమ పనితీరును మెరుగుపరుచుకుని 'ఎ' గ్రేడ్ సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుతం 'సి' గ్రేడ్‌లో వ్యవసాయం, ఉద్యాన శాఖ, సెరికల్చర్, రిజిస్ట్రేషన్, ఫిషరీస్, ఫారెస్ట్, స్కూల్ ఎడ్యుకేషన్, మెడికల్ అండ్ హెల్త్, పోలీస్ శాఖలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే 'బి' గ్రేడ్‌లో ఆర్ అండ్ బి, హౌసింగ్, ఇండస్ట్రీస్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీరాజ్ తదితర శాఖలు ఉన్నాయని తెలిపారు. ఈ శాఖలు తమ గ్రేడింగ్‌ను మెరుగుపరుచుకునేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా స్థూల ఉత్పత్తికి సంబంధించిన కీలక ఆర్థిక సూచీలపై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ సూచీల ఆధారంగానే జిల్లా అభివృద్ధి స్థాయిని అంచనా వేయబడుతుందని కలెక్టర్ గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలులో తక్కువ శాతం నమోదైన విభాగాల్లో లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, ప్రతి నెలా 5వ తేదీ లోపు సంబంధిత హెచ్‌ఓడీలు స్వయంగా డేటాను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఓ ఓబులేషు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జనవరి 25 వ తేదీ న నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు

**17 సంవత్సరంలోపు బాల బాలికలకు ప్రత్యేక విభాగాలలో**

**రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక**



**నంద్యాల బ్యూరో, జనవరి 23,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 25 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల కు రామకృష్ణ డిగ్రీ కళాశాల శ్రీ స్వామి వివేకానంద ఆడిటోరియం లో నంద్యాల జిల్లా స్థాయి 17 సంవత్సరముల లోపు బాల బాలికలకు వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్.రవికృష్ణ,కార్యదర్శి రామసుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 24 వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలని,నంద్యాల జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగబోవు రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఇతర వివరాలకు సంప్రదించవలసిన నెంబర్ 9010451585.

## ప్రత్యేక పూజలతో వసంత పంచమి వేడుకలు



**బండి ఆత్మకూరు, జనవరి 23, (రిపబ్లిక్ న్యూస్):-** స్థానిక రాఘవేంద్ర హై స్కూల్లో వసంత పంచమి వేడుకలు ప్రత్యేక పూజలతో జరుపుకున్నారు. శుక్రవారం మాఘశుద్ధ పంచమి పురస్కరించుకొని వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా కరస్పాండెంట్ బిజ్జం వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో చదువుల తల్లి సరస్వతి దేవికి విశిష్ట పూజలు చేసి పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. శ్రీ సరస్వతి దేవి అమ్మవారి పాదాల చెంత విద్యార్థుల పుస్తకాలు,పెన్నులు వంటి విద్య సామాగ్రి ఉంచి అమ్మవారినీ ధ్యానించారు. వసంత పంచమి రోజున శ్రీ సరస్వతీ దేవి అమ్మవారిని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఇందులో భాగంగా మండలంలోని పలు ఆలయాల్లో వసంత పంచమి వేడుకలు అత్యంత భక్తి శ్రద్దల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎండి రోకియా బేగం, ఉపాధ్యాయ సిబ్బంది జయప్రకాశ్ రెడ్డి, సుధాకర్, నారాయణరెడ్డి, మణిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థిని



**బండి ఆత్మకూరు జనవరి 23 ( రిపబ్లిక్ న్యూస్) :** రాష్ట్ర స్థాయిలో జరిగే స్పెల్ బి కాంపిటీషన్ కి మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అబ్దుర్ రాఫీ తెలిపారు.స్థానిక మోడల్ స్కూల్ నందు ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి చదువుతున్న విద్యార్థి అర్చన రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీకి ఎంపికైనట్లు తెలిపారు.గురువారం కడపలో జరిగిన జోనల్ స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభతో కనబర్చిందని తెలిపారు. ఈ నెల 31 న విజయవాడలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో తమ పాఠశాల విద్యార్థిని పాల్గొనడం సంతోషకరమని తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని రేవతినీ శుక్రవారం ప్రిన్సిపాల్ అబ్దుర్ రాఫీతో పాటు అధ్యాపకులు నూర్జహాన్, ఇలియాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ అధ్యక్షురాలిగా గౌరు చరిత రెడ్డి ప్రమాణ స్వీకారం



**నంద్యాల, జనవరి 23, (రిపబ్లిక్ న్యూస్):** తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవం ఆదివారం జరుగనుంది. తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ అధ్యక్షురాలిగా గౌరు చరిత రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించబడుచున్నది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ జనరల్ సెక్రటరీ, కమిటీ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రేపు (ఆదివారం) ఉదయం 10:00 గంటలకు చాపిరేవుల పుసులూరు రోడ్ ఎస్. ఆర్ ఫంక్షన్ హాల్ నందు కార్యక్రమం నిర్వహించబడినని శుక్రవారం టిడిపి నాయకుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ లోని తెలుగుదేశం పార్టీ అన్ని మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు, కార్యకర్తలు హాజరు అయ్యి విజయవంతం చేయవలసిందిగా టిడిపి నాయకులు కోరారు.

## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)" ఏర్పాటు

**సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత**



**నంద్యాల క్రైం, జనవరి 23, (రిపబ్లిక్ న్యూస్):** పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)" ను శుక్రవారం నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, హోంగార్డ్స్ వారి యొక్క సమస్యల గురించి ఎస్పీకి తెలియచేసినారు. జిల్లా ఎస్పీ సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలిసికొని వాటిపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు.ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమం ద్వారా సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకోని పరిష్కరిస్తున్నామన్నారు. విధులలో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియ చేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com

# గ్రూప్ టెంపుల్స్ ఈవోగా రమణ



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 23 రిపబ్లిక్ న్యూస్** పుంగనూరు నియోజకవర్గ గ్రూప్ టెంపుల్స్ ఈవోగా రమణ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు గతంలో ఇక్కడ పనిచేస్తున్న కమలాకర్ రావు కర్నూలుకు బదిలీ అయ్యారు మదనపల్లి ఈవోగా ఉన్న రమణ ఇక్కడికి నియమితులయ్యారు ఈ మేరకు ఆయన స్థానిక మృత్యుంజయశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఇకపై ఆలయంలో వివిధ సేవా టికెట్లను నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన రమణ తెలిపారు.కాగా భూ సమస్యలు ఆర్థికపరమైన సమస్యలను పరిష్కరించి టికెట్లను నిర్వహించాలని అర్చకులు అధికారులకు తెలియజేశారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని వారు అన్నారు.

## ప్రదీప్ రాజు యువసేన ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**చౌడేపల్లి ప్రతినిధి**
**జనవరి 23 రిపబ్లిక్ న్యూస్**



అన్నమయ్య జిల్లా, పుంగనూరు నియోజకవర్గం, చౌడేపల్లి మండలం, పందిలపల్లి పంచాయతీలోని పలు గ్రామాల్లో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పంచాయతీ అధ్యక్షుడు కిషోర్ సాగిరాజు, సర్పంచ్ కదిరప్ప, , నాయకులు ఆదినారాయణ, జగదీష్, గణపతి రెడ్డి, నరేష్, హనుమంత రెడ్డి, మధుసూదన్ రెడ్డి, స్టోర్ కదిరప్ప,గ్రామ కమిటీ నాయకులు,ప్రదీప్ రాజు అభిమానులు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

## మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ గారి ఆశీస్సులు నాపై ఇప్పటికి ఉంటాయని వనం వెంకటేశం అన్నారు

**మెదక్ జిల్లా ప్రతినిధి**
**జనవరి 23( రిపబ్లిక్ న్యూస్)**



మెదక్ జిల్లా మెదక్ మున్సిపల్ పరిధిలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ కష్టపడ్డ కార్యకర్తకు కచ్చితంగా అవకాశం లభిస్తుంది పార్టీ అధినాయకత్వం గుర్తిస్తుంది జరిగే మున్సిపల్ ఎన్నికలలో ఎవరెవరికి ఏ ఏ స్థానాలు కేటాయించాలో ఇప్పటికే సర్వే రిపోర్ట్ తీసుకోవడం జరిగింది అందులో భాగంగానే యువ నాయకుడు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఇప్పటికే శ్రీకారం చుట్టి అభివృద్ధి పనులను పరిగెత్తిస్తూ మున్సిపల్ చైర్మన్ పీఠం తో పాటు అన్ని కౌన్సిలర్లు కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా అందరూ సమాయత్తంగా పనిచేయాలని ఆయన ఆదేశించడం జరిగింది ఇందులో భాగంగా మెదక్ మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి 10వవార్డ్ అభ్యర్థిగా ఇప్పటికే ప్రజలలో నాయకులలో ప్రచారం కొనసాగించుకుంటూ వనం వెంకటేశం లత మాట్లాడుతూ వార్డులో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసేవే మా అంతిమ లక్ష్యంగా పనిచేస్తామని మాయమాటలు చెప్పే వాళ్ళం కాదు పనిచేసే విధానం కలిగిన వ్యక్తులుగా మీ ముందుకు వస్తున్న మమ్ము ఆశీర్వదించి 10వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా బరిలో ఉంటున్నామని ఎమ్మెల్యే రోహిత్ గారి దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందిస్తూ సర్వే రిపోర్టులో మీ పేరు ఉన్నదని ఆయన చెప్పడంతో మాకు ఇంకా ఎంతో బలం చేకూరిందని దీన్ని ఇలాగే కొనసాగిస్తూ వార్డు అభివృద్ధి కోసం శాయ శక్తుల అందరికీ అందుబాటులో ఉంటూ అభివృద్ధి పథంలో నడిపించడంలో ముందుంటామని ప్రజలతో కలియ తిరుగుతూ మీతోమేము మాతో మీరు అని వనం లత వెంకటేశం కొనియాడరు

## 6వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి.

### -రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్ .

**అందోల్ జనవరి 23 ( రిపబ్లిక్ న్యూస్)**



ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో రసవత్తరంగా సాగుతున్న నువ్వా నేనా అంటూ 6వ వార్డ్ అభ్యర్థి దామోదర్ రాజనర్సిం ఆశీస్సులు తీసుకొని నేను ముందుకొస్తున్న అంటూ రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్ బరిలో ఉన్నారు. ఎమ్మెల్యే ఎలక్షన్లో ప్రతి ప్రజలకు ముందుండి గెలిపించిన రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు . ప్రజాసేవకై మీ ముందుకు వస్తున్న గ్రామ అభివృద్ధి అంటే మన 6వ వార్డ్ గ్రామ ప్రజలు ఇంతకుముందు టిఆర్ఎస్ ప్రభుత్వం చేయాలని పనులు మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులు తీసుకొని అభివృద్ధికై మీ ముందుకు వస్తున్న అని రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్ అన్నారు. వార్డ్ అభివృద్ధి చేయడానికి మంత్రి ఆశీస్సులు తీసుకొని మన వార్డ్ ప్రజలకు రావాల్సిన పథకాలు కానీ ఇందిరమ్మ ఇల్లు గాని ,డబుల్ బెడ్ రూమ్ కానీ ,ప్రతి ఒక్క ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు ముందుండి ప్రజల వద్దకు చేరేలా నేను చూస్తానని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులు కాకుండా త్రిష దామోదర్ రాజనర్సింహ తీసుకొని ఆశీస్సులు తీసుకొని రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్ ప్రజాసేవకై మీ ముందు ఉంటానని ఆమె అన్నారు.

# అడవి బూదుగురులో బహుజన సేన గ్రామ కమిటీ ఏర్పాటుకు సిద్ధం

### అడవి బుదుగురులో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు - బహుజన సేన అండ

**చిత్తూరు జిల్లా (జనవరి 23) (రిపబ్లిక్ న్యూస్)**
అడవి బుదుగురు గ్రామంలో సామాజిక వివక్షకు వ్యతిరేకంగా మరియు రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం బహుజన సేన తన పోరాటాన్ని ఉధృతం చేస్తోంది. శుక్రవారం నాడు బహుజన సేన నాయకత్వ బృందం గ్రామంలోని దళిత వాడను సందర్శించి, అక్కడ ఎదురవుతున్న సామాజిక సమస్యలను స్వయంగా పరిశీలించారు.అంబేద్కర్ విగ్రహంపై పట్టు గ్రామ నడిబొడ్డున డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని దళిత వర్గాలు భావించగా, అంబేద్కర్ విగ్రహంపై అడ్డంకులు కల్పించడాన్ని బహుజన సేన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎక్కడైతే అడ్డుకున్నారో, అదే చోట విగ్రహాన్ని ఏర్పాటు చేసి తీరుతామని నాయకులు స్పష్టం చేశారు.
చట్టాలపై అవగాహన గ్రామంలో సామాజిక వివక్షకు గురవుతున్న వారికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ, వారికి చట్టబద్ధమైన రక్షణ మరియు హక్కులపై



అవగాహన కల్పించారు. దీనికి సంబంధించి చట్టాల పుస్తకాలను (రూజు 2018) వారికి అందజేశారు.
గ్రామస్తులు విన్నపం గ్రామ కమిటీ ఏర్పాటు
బహుజన సేన అడవి బూదుగురు గ్రామ కమిటీని ఏర్పాటు చేయడం కోసం, బహుజన సేన ను సవినయంగా ఆహ్వానించి మేము త్వరలోనే అడవిబుదుగురులో "బహుజన సేన – గ్రామ కమిటీ"ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. సామాజిక న్యాయం కోసం ఏ పోరాటానికైనా సిద్ధమని నాయకులు పిలుపునిచ్చారు."బహుజన సేన ఎల్లప్పుడూ అణగారిన వర్గాల వెంటే ఉంటుంది. రాజ్యాంగ నిర్మాత విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో ఎటువంటి అడ్డంకులు సృష్టించినా సహించేది లేదు. చట్టబద్ధంగా పోరాడి హక్కులను కాపాడుకుంటాం" అని నాయకులు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో బహుజన సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందప్ప, చిత్తూరు జిల్లా అధ్యక్షులు బుర్రా సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్, కుప్పం నియోజకవర్గం కోశాధికారి వేలు,కుప్పం నియోజకవర్గం క్రిస్టియన్స్ విభాగం అధ్యక్షులు యోనా పాస్టర్, కుప్పం నియోజకవర్గం క్రిస్టియన్ విభాగం ఉపాధ్యక్షులు ఎం.అరుణాచలం, కుప్పం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి రవి,శాంతిపురం మండల ఉపాధ్యక్షులు మంజునాథ్, అడవి బూదుగురు బహుజన నాయకులు అన్బు, సంతోష్, దేవరాజు, శివాజీ, సంజీవన్, కలమణి, సందీప్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు





**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 23 రిపబ్లిక్ న్యూస్**
మండల కేంద్రమైన చౌడేపల్లిలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ నందు భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అదే విధంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు వీటన్నిటితో పాటు విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి ప్రసంగిస్తూ నారా లోకేష్ యువతకు కార్యకర్తలకు అండగా ప్రజల అభివృద్ధికి దిక్సూచి లాంటి నాయకుడు అన్నారు. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే లక్ష్యంతో పనిచేస్తున్న ఆయన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు కార్యకర్తలకు ధైర్యంగా అండగా నిలిచే నాయకుడిగా ప్రజల్లో విశేష గుర్తింపు సంపాదిస్తున్నారన్నారు. నారా లోకేష్ ఆయురారోగ్యాలతో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్ర ప్రజలకు మరింత సేవా చేయాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు అర్జున్ రాయల్,ఆవుల రామచంద్రయ్య,పూల చంద్రమౌళి, పవన్ కుమార్, శ్రీధర్ రాజు(గిరి) జంపాల శ్రీనివాసులు నాయుడు, బోయకొండ సుబ్బు ,సోము, చంగల్రాయప్ప, గని ,ముని వెంకటప్ప,నాగరాజు రెడ్డి ,అమిద్, పంజాని పల్లి బాబు నాయుడు, చారాల విజయభాస్కర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాంప్రదాయపద్ధంగా దేవర ఎద్దుకు అంత్యక్రియలు

### నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి

**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 23 రిపబ్లిక్ న్యూస్**
మండలంలోని సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల పండుగకు చెందిన దేవర ఎద్దుకు సాంప్రదాయపద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు. దేవర ఎద్దు శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందింది. మర్రిమాకులపల్లి కాగతి పంచాయతీలకు చెందిన రైతులు చుట్టుపక్కల ప్రాంతాల వారు మర్రిమాకులపల్లికి చేరుకొని దేవల ఎద్దుకు అంత్యక్రియలు నిర్వహించారు. రాజనాల బండ అర్చకులు సాంప్రదాయపద్ధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల వారందరూ చేరుకోవడంతో ఆ ప్రాంతం దేవర ఎద్దు నామస్మరణతో మార్మోగింది 14



సంవత్సరాల క్రితం గాజులవారి పలికి చెందిన రైతు కుటుంబం నుంచి దేవరయద్దును రాజనాల పండుగకు సమర్పించారు .
రాజనాల బండ దేవర ఎద్దు మరణించింది. అన్న వార్త వినగానే మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు



గువ్వల రమేష్ రెడ్డి మర్రిమాకులపల్లి కి చేరుకున్నారు. దశాబ్దాల తరబడి స్వామివారికి సేవలందించిన దేవరెద్దుకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**జగిత్యాల జిల్లా జనవరి 23( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో వసంత పంచమి వేడుకలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. చదువుల తల్లి, జ్ఞాన ప్రదాత అయిన సరస్వతీ దేవి జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ ఉత్సవాలు జరిగాయి.కార్యక్రమంలో సరస్వతీ పూజ ఉదయాన్నే పాఠశాల ఆవరణలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి సరస్వతీ దేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు విద్యార్థులు తమ పుస్తకాలు, పెన్నులను అమ్మవారి పాదాల చెంత ఉంచి ఆశీస్సులు పొందారు. పాఠశాల ప్రాంగణమంతా పసుపు పువ్వులతో అలంకరించి పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. చిన్నారి విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు సరస్వతీ వందనం, భక్తి గీతాలు ఆలపించడంతో పాటు పద్య పఠనం మరియు నృత్య ప్రదర్శనల ద్వారా తమ నైపుణ్యాలను చాటుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె వేణుగోపాల్ రావు మాట్లాడుతూ.విద్యార్థుల జీవితంలో జ్ఞానం మరియు క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సరస్వతీ దేవి ఆశీస్సులతో విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు అనంతరం విద్యార్థులకు ప్రసాద వితరణ చేయడంతో కార్యక్రమం ముగిసింది.






## సాహిత్యాభిమానికి ఐ ఏ ఎస్ రావడంతో హర్షం



**జగిత్యాల జిల్లా జనవరి 23( రిపబ్లిక్ న్యూస్)**జి.వి.శ్యాంప్రసాద్ లాల్ కన్ఫర్మ్ ఐఏయస్ కావడంతో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు చెరుకు మహేశ్వర శర్మ హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సాహిత్యాభిమానులు శ్యాం ప్రసాద్ గతంలో ఈనాడు కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేశారని తర్వాత మండల తహసిల్దారుగా, జాయింట్ కలెక్టర్ గా,గురుకుల పాఠశాలల డైరెక్టర్ గా విద్యాభివృద్ధి కోసం వారు ఎనలేని కృషి చేశారని కొనియాడారు పలు సాహితీ కార్యక్రమాలు నిర్వహించి కవులు రచయితలకు ప్రోత్సాహం అందించారని వారి తండ్రి ఉపాధ్యాయులు ఆచార్య రజనీ శ్రీ పేరుతో ఉత్తమ రచనలకు అవార్డులు అందజేస్తున్నారని అన్నారు.వారు ఐఏయస్ కావడంతో సాహిత్య కార్యక్రమాలు పెద్ద సంఖ్యలో జరుగుతాయని సాహిత్యాభిమానులు చెరుకు మహేశ్వర శర్మ హర్షం వ్యక్తంచేశారు.